

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 02 అక్టోబర్ 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 229

తిరుమలలో నేడు

శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



హనుమంత వాహనం

ఇంద్రకీలాద్రిపై నేడు

శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు



శ్రీ సరస్వతీ దేవి



## సిఐ అంజు కండకావరం

- శ్రీకాళహస్తిలో మహిళా చిరువ్యాపారిపై సిఐ దౌర్జన్యకాండ
- బూటుకాళ్లతో తన్నుకుంటూ... స్టేషన్‌కు లాక్కెళ్లి హింస
- గతంలో తెలుగుదేశం నేతలపైనా చేయిచేసుకున్న అంజు
- చేతిదురుసు, నోటీదూలతో పోలీసుశాఖ పరువు గంగలో!
- యూనిఫామ్ లో ఉన్న ఇడియట్స్ అంటూ పోలీసులపైనా ప్రతాపం

5



ఆపరేషన్ చేయించుకున్నానని వేడుకున్నా...

## బూటుకాలితో గుండెలపై తన్నింది!

- రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళ ధనలక్ష్మి

కోర్టు చీవాట్లు పెట్టినా..

## బుద్ధిరాలేదా?

- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



4

చింతకాయల విజయ్ ఇంటిపై

## సిఐడి రౌడీల దాడి!

- అరాచకం సృష్టించిన సిఐడి పోలీసులు
- పనిమనిషి, డ్రైవర్లపై గూండాయిజం
- ముక్కుపచ్చలారని చిన్నారులపై వత్తిడి
- ఎవరో చెప్పకుండా ఇంట్లో చొరబడి అరాచకం
- సిఐడి తీరుపై జుబ్లీహిల్స్ స్టేషన్‌లో ఫిర్యాదు



4



మీరు సిఐడి పోలీసులా...

## వీధి రౌడీలా?

- పసిపిల్లలను కూడా బెదిరిస్తారా?
- టిడిపి అధినేత చంద్రబాబు మండిపాటు

4

# మహాపురుషుడి మైలురాళ్లు



## బహు భాషా పరిజ్ఞానం

ఇంగ్లీష్, హిందీ భాషల ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో వాటి బోధనను తప్పనిసరి చేశారు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## విద్యా వ్యవస్థ పటిష్ఠం

38,000 పాఠశాలలు నిర్మాణం చేసి 1.6 లక్షల ఉపాధ్యాయులను నియమించి విద్యా వ్యవస్థను పటిష్టం చేశారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


ఆడపడుచులకు
స్వతంత్ర ప్రతిపత్తితో
కూడిన సమజీవనం
కలిగించాలన్నదే
తెలుగుదేశం ఆశయం
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : బీసీ కులవృత్తిదారులకు సున్నా వడ్డీకే రూ.10 వేల రుణం
105
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
నవ రత్నాల్లో
పెట్టలేదు... హామీ
అమలు చేయలేదు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# విజయ్ ఇంటిపై సిఐడి రౌడీల దాడి!

- అరాచకం సృష్టించిన సిఐడి పోలీసులు
- పనిమనిషి, డ్రైవర్లపై గూండాయిజం
- ముక్కుపచ్చలారని చిన్నారులపై వత్తిడి
- ఎవరో చెప్పకుండా ఇంట్లో చొరబడి అరాచకం
- సిఐడి తీరుపై జుబ్లీహిల్స్ స్టేషన్‌లో ఫిర్యాదు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్)



రాష్ట్రంలో గత కొంతకాలంగా జగన్‌రెడ్డి తొత్తులుగా మారి ప్రతిపక్షనేతలపై ప్రతాపం చూపుతున్న ఎపి సిఐడి పోలీసుల దుశ్చర్యలు పరాకాష్టకు చేరాయి. ఈసారి సిఐడి పోలీసులు ఏకంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టిడిపి సోషల్ మీడియా ఇన్‌చార్జి చింతకాయల విజయ్‌ను టార్గెట్ చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌రోడ్డు నెంబర్ 3లో ఉన్న విజయ్ ఇంటికి సీఐడీ పోలీసులు శనివారం ఉదయం చేరుకున్నారు. అపార్ట్‌మెంట్ కాపలాదారుడిని విజయ్ ఇంటి చిరునామా వాకబుచేశారు. అదే సమయంలో అక్కడ ఉన్న విజయ్ కారు డ్రైవర్‌ను వెంట పెట్టుకొని సీఐడీ పోలీసులు విజయ్ ఇంట్లోకి చొరబడ్డారు. ఒక సిఐడి అధికారి పనిమనుషులను దారుణంగా కొట్టి, కడుపులో పిడిగుద్దులు గుద్ది తీవ్రంగా హింసించారు. అదేమని ప్రశ్నించిన డ్రైవర్ పై చేయిచేసుకున్నారు. ఒక మహిళా పోలీసు అయిదేళ్ల చిన్నారులను బెదిరించి, ఫోటోలు తీసుకున్నారు. ఆ సమయంలో విజయ్ ఇంట్లో లేరని పనిమనిషి చెప్పగా సీఐడీ పోలీసులు ఇల్లు మొత్తం వీడియో తీశారు. సిఐడి పోలీసు వచ్చిన సమయంలో విజయ్ ఇంటివద్ద లేకపోవడంతో అభంశుభం తెలియని విజయ బిడ్డలను రకరకాల ప్రశ్నలతో వేధించారు. మీ నాన్న ఎక్కడ ఉన్నాడో చెప్పాలంటూ చిన్నారులను గద్దించారు. దీనిని గమనించిన విజయ్ న్యాయవాది, అపార్ట్‌మెంట్ వాసులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. విజయ్ పెద్ద కుమార్తెను కూడా వివరాలుచెప్పాలంటూ వత్తిడితెచ్చారు. విజయ్ ఇంటిలో అరాచకపర్వానికి సిఐడి సిఐ పెద్దిరాజు సూత్రధారిగా ఉన్నారు.తమను విజయ్ ఇంట్లోకి తీసుకెళ్లాలని సిఐడి పోలీసులు తమపై చేయి చేసుకున్నారని విజయ్ కారు డ్రైవర్ తెలిపాడు. నోటీసులు ఇచ్చి వెళ్తున్న సమయంలో విషయం తెలుసుకున్న కొందరు టీడీపీ నాయకులు విజయ్ ఇంటికి చేరుకున్నారు. ఇంట్లో డ్రైవర్, పనిమనిషిపై దౌర్జన్యం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని సీఐడీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. మఫ్టీలో వచ్చిన మీరు పోలీసులో, గూండాలో మాకెలా తెలుస్తుందని నిలదీయగా, వారు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు. ఓ కేసులో 41ఏ సీఆర్పీసీ నోటీసులు ఇచ్చేందుకు మాత్రమే వచ్చామని సీఐడీ అధికారి పెద్దిరాజు తర్వాత మీడియాకు తెలిపారు. ఈ నెల 6వ తేదీన ఉదయం 10.30 నిమిషాలకు మంగళగిరిలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఉన్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

**రౌడీల్లా ఇంట్లో చొరబడిన సిఐడి పోలీసులు!**

ఇదిలావుండగా సిఐడి పోలీసులు చింతకాయల విజయ్ ఇంటికి వచ్చిన సమయంలో వారు ఎవరో, ఎందుకు వచ్చారో కుటుంబసభ్యులకు ఎలాంటి వివరాలు చెప్పకుండా దౌర్జన్యంగా ఇంట్లోకి ప్రవేశించారు. కుటుంబసభ్యులు, పనిమనిషులు, చిన్నారులను భయభ్రాంతులకు గురిచేశారు. విజయ్ ఇంట్లోకి అక్రమంగా చొరబడటమేగాక ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న సిఐడి పోలీసు అసలు పోలీసులో, రౌడీలో తెలియక గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఒక్క ఉదుటన విజయ్ ఇంటిని చుట్టుముట్టిన సిఐడి పోలీసులు తొలుత ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కుటుంబ సభ్యులను రౌడీలమాదిరిగా బెదిరించారు. చివరకు విజయ్ లాయర్, ఇంటి చుట్టుపక్కలవారు రావడంతో తమ బండారం బట్టబయలవుతుందని భావించి 41ఎ నోటీసులు ఇచ్చి అక్కడనుంచి జారుకున్నారు. సిఐడి పోలీసుల వ్యవహారశైలిపై టిడిపి నేతలు బంజారాహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో వైసిపి పేటిఎం కుక్కలకు దీటుగా సమాధానమిస్తున్నందుకే చింతకాయల విజయ్‌ను గత కొంతకాలంగా ఎపి సిఐడి టార్గెట్ చేసింది. జగన్‌రెడ్డి తొత్తులుగా మారిన పోలీసురౌడీలు, తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో ప్రతిరోజూ సోషల్ మీడియాలో మొరిగే పేటిఎం కుక్కలను ఉసిగొల్పి ఎంత హడావిడిచేసిన చివరకు ప్రజాస్వామ్యంలో గెలిచేది ధర్మం, న్యాయమే. అధికారంతో సంబంధం లేకుండా 40సంవత్సరాలుగా ప్రజల వెన్నంటి ఉంటూ వారి తరపున పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ సైనికులను జగన్‌రెడ్డి తొత్తులుగా మారిన పోలీసులు,కుక్కబిస్కట్లకు ఆశపడి మొరిగే పేటిఎం కుక్కలు ఏమీ చేయలేవని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాం.

## మీరు సిఐడి పోలీసులా.. వీధి రౌడీలా?

- పసిపిల్లలను కూడా బెదిరిస్తారా?
- టిడిపి అధినేత చంద్రబాబు మండిపాటు



అమరావతి: రాష్ట్రంలో సిఐడి పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తూ వారు పోలీసులో, రౌడీలో అర్థం కావడం లేదని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు మండిపడ్డారు. చింతకాయల విజయ్ ఇంట్లో అక్రమంగా చొరబడి అయిదేళ్ల పసిపిల్లను పోలీసులు బెదిరిస్తారా అని ప్రశ్నించారు. టిడిపి యువనేత చింతకాయల విజయ్ ఇంట్లోకి దోపిడీ దొంగల్లా పోలీసులు చొరబడటాన్ని టిడిపి అధినేత తీవ్రంగా ఖండించారు. విజయ్ ఇంట్లో చిన్న పిల్లలను, పని వాళ్లను భయభ్రాంతులను చేసేలా సిఐడి పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం. చివరకు పసిపిల్లను పోలీసులతో భయపెట్టే నీచమైన స్థితికి జగన్ రెడ్డి దిగజారాడు. సిఐడి పోలీసులు నోటీసులు ఇచ్చేందుకే వస్తే, డ్రైవర్ పై దాడి చెయ్యడం ఎందుకు? కేసులు, విచారణల పేరుతో పోలీసులను రౌడీల్లా ప్రతిపక్ష నేతలపైకి జగన్‌రెడ్డి ఉసిగొల్పుతున్నాడు. బీసీ నేత అయ్యన్న పాత్రుడు కుటుంబంపై మొదటి నుంచీ జగన్‌రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో నర్సీపట్నంలో అయ్యన్న ఇంటిపై ఇలాగే దాడి చేశారు. రాష్ట్రంలో రోజుకో సిఐడి కేసు, వారానికో అరెస్టు తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు మరేమీ చెయ్యడం లేదు. ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే ప్రతిపక్షానికి ప్రజాస్వామ్య పద్ధతిలో సమాధానం చెప్పాలి. సిఐడి లాంటి విభాగాన్ని అడ్డుపెట్టుకుని వేధింపులతో పాలన సాగించడం సిగ్గుచేటని చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు.

## కోర్టు చీవాట్లు పెట్టినా బుద్ధిరాలేదా?

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్**



అమరావతి: హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న ట్రెండ్ సెట్ అపార్ట్మెంట్‌లో చింతకాయల విజయ్ ఇంటికి ఎటువంటి నోటీసులు లేకుండా వెళ్లిన ఏపి పోలీసులు అక్రమ అరెస్ట్‌కి ప్రయత్నించడం దారుణమని తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎందుకు వచ్చారో చెప్పకుండా తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోకి చొరబడి, కుటుంబ సభ్యులు, ఇంట్లో పనిచేసే వారిపై బెదిరింపులకు పాల్పడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కోర్టు ఎన్ని సార్లు చివాట్లు పెట్టినా జగన్ సర్కార్‌కి బుద్ధి రావడం లేదు. పోలీస్ వ్యవస్థని రాజకీయ కక్ష సాధింపు సంస్థగా మార్చు కున్నారు. బిసి నేత అయ్యన్న పాత్రుడు కుటుంబాన్ని వేధించడమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. నేరాలు - ఘోరాలు చేస్తున్న వైసిపి నేతలకు ప్రభు త్వం సన్మానాలు చేసి పదవులు కట్టబెడుతోంది. ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న టిడిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారు. అయ్యన్నపాత్రుడు కుటుంబాన్ని టచ్ చేసిన ఏ ఒక్కరిని వదిలి పెట్టం. వైసిపి అధికార మదాన్ని అణిచివేస్తామని లోకేష్ హెచ్చరించారు.

# సిఐ అంజు కండకావరం

- శ్రీకాళహస్తి మహిళా చిరువ్యాపారిపై సిఐ అంజు దౌర్జన్యకాండ
- బూటుకాళ్లతో తన్నుకుంటూ... స్టేషన్‌కు లాక్కెళ్లి హింస
- గతంలో తెలుగుదేశం నేతలపైనా చేయిచేసుకున్న అంజు
- చేతిదురుసు, నోటిదూలతో పోలీసుశాఖ పరువు గంగలో!
- యూనిఫామ్‌లో ఉన్న ఇడియట్స్ అంటూ పోలీసులపైనా ప్రతాపం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి)

ఆమె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయిలో ఉన్న ఓ పోలీసు అధికారి... ఆమె ప్రవర్తన యావత్ పోలీసు వ్యవస్థకే అవమానకరం... సామాన్య పౌరులు, అభాగ్యులతో పాటు సాటి పోలీసుల పట్ల కూడా ఆమె వ్యవహారశైలి చూస్తే యావత్ సభ్యసమాజం తలదించుకుంటోంది. పేరుకే పోలీసు అధికారి అయినా ఆమె చేష్టలు చంబల్ లోయలో బందిపోట్లను తలపిస్తాయి. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండతో సామాన్యజనంపై రెచ్చిపోతున్న ఆ పోలీసు అధికారి పేరు అంజుయాదవ్ అలియాస్ అంజు. ప్రస్తుతం శ్రీకాళహస్తి సిఐగా బాధ్యతలు వెలగబెడుతున్నారు. రెక్కాడితేగానీ డొక్కాడని ఓ మహిళా చిరువ్యాపారిపై శుక్రవారం రాత్రి ఆమె దౌర్జన్యకాండ, ప్రవర్తన చూసి యావత్ పోలీసు వ్యవస్థతోపాటు రాష్ట్ర ప్రజానీకం విస్మయానికి గురైంది. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏలుబడిలో పనిచేస్తున్న పోలీసు అధికారి కనుక



రాష్ట్రంలో గత 40నెలల అరాచక పాలన గమనించిన మేధావులు మాత్రం యథారాజా... తథాప్రజ.. ఓ ఫ్యాక్షనిస్టు, దోపిడీదారు ఏలుబడిలో అంజుయాదవ్ ఓ మచ్చుతునక మాత్రమేనని సెలవిస్తున్నారు.

## అంజుయాదవ్ అరాచకం సాగిందిలా...!

శ్రీకాళహస్తి సెంటర్‌లో రోహిత్ దాబా పేరుతో ఒట్టికొండల హరినాయుడు ఓ హోటల్ నడుపుతున్నాడు. శుక్రవారం రాత్రి తాను పనులపై బయటకు వెళ్తూ భార్య ధనలక్ష్మిని కౌంటర్‌లో ఉంచి వెళ్లాడు. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో సిఐ అంజుయాదవ్ పోలీసు జీపు ఒక్క ఉదుటన దాబాపై దాడిచేశారు. రాత్రి 10గంటల వరకు సమయం ఉన్నా హోటల్ మూయరా అంటూ విరుచుకుపడ్డారు. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ధనలక్ష్మిపై అత్యంత అమానవీయంగా అంజుయాదవ్ దాడికి దిగింది. పెద్దాపరేషన్ చేయించుకున్నాను వదిలేయాలని ప్రాథేయపడుతున్నా,ఒంటిపై బట్టలు చెరిగిపోతున్నా అంజు యాదవ్ మనసు కరగలేదు. అసహాయురాలైన ధనలక్ష్మి కేకలు వేస్తున్నా అంజుయాదవ్ గురించి తెలిసిన స్థానికులు అడ్డువచ్చేందుకు సాహసించలేదు. తన తల్లికి ఆపరేషన్ జరిగింది. వదిలేయాలని ఆమె కుమారుడు చేతులెత్తి దణ్ణం పెట్టినా సిఐ అంజు దయతలచలేదు. ధనలక్ష్మిని తన్నకుంటూ ఈడ్చుకెళ్లి పోలీసు వ్యాన్ లో కుక్కేశారు. స్టేషన్ కు తీసుకెళ్లాక కూడా వదలకుండా బూటుకాలితో గుండెలపైనా, పొత్తికడుపుపైనా తన్నడంతో ఆమె తీవ్ర గాయాలపాలై ప్రస్తుతం తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

## అసలు కథ ఇదీ!

దసరా పండుగ సందర్భంగా శ్రీకాళహస్తిలో ఉన్న హోటళ్లు, వ్యాపారస్తులందరికీ సిఐ ఎంతెంత ఇవ్వాలో ముందుగానే పిలిపించి చెప్పింది. అందులో భాగంగా హరినాయుడుకు కూడా రూ.30వేలు ఇవ్వాలని చెప్పింది.అయితే ప్రతికూల పరిస్థితుల్లో తాముహోటల్ నడుపుతున్నానని, అంత ఇచ్చుకోలేనని చెప్పాడు. దీంతో కక్షగట్టిన సిఐ అంజుయాదవ్ అతనిని టార్గెట్ చేసి గత కొద్దిరోజులుగా వేధింపులకు గురిచేస్తోంది. శుక్రవారం రాత్రి రోహిత్ దాబా వద్ద సాగిన అరాచక పర్వం వెనుక కారణం సిఐ లంచాలదాహమేనని హరినాయుడు వాంగ్మూలాన్ని బట్టి స్పష్టమవుతోంది.

## గతంలో ప్రతిపక్షనేతలపైనా దాడి!

శ్రీకాళహస్తి సిఐ అంజుయాదవ్ అరాచకం ఇప్పుడు కొత్తేమీ కాదు. నెలరోజుల క్రితం టిఎన్ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యపై ఆందోళన చేస్తున్న సమయంలో టిఎన్ ఎస్ఎఫ్ అధ్యక్షుడు లక్ష్మణ్ పై నోరుపారేసుకుంటూ దాడికి దిగారు. అదేమని ప్రశ్నించిన మరో సీనియర్ నేతను కూడా చెంప చెళ్లుమన్పించారు. ఆ సమయంలో సాటి పోలీసులపై కూడా అంజూయాదవ్ విరుచుకుపడుతూ ఏడ్రా యూనిఫారంలో ఉన్న ఇడియట్స్... బండి రమ్మని చెప్పి ఎంత సేపైంది అంటూ చిందులు వేశారు. ఆమె చేతిదురుసు, నోటిదూలతో ప్రతిరోజూ చేసే అరాచకం భరించలేక, ఎవరికీ చెప్పుకోలేక సాటి పోలీసులు కూడా తలపట్టుకుంటున్నారు.

## స్టేషన్‌కు పిలిపించి రూ.30వేలు అడిగింది!

**ఇవ్వకపోవడం వల్లే మాపై కక్షగట్టింది ♦ హోటల్ యజమాని హరినాయుడు**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి)



సిఐ అంజుయాదవ్ తమను ఏం చేస్తుందో తెలియడం లేదని శ్రీకాళహస్తిలో సిఐ అంజుయాదవ్ చేతిలో తీవ్ర చిత్రహింసలకు గురై ఆసుపత్రి పాలైన ధనలక్ష్మి భర్త హరినాయుడు ఆందోళన వ్యక్తం చేశాడు. గతంలో తమను లంచం అడగ్గా ఇవ్వకపోవడంవల్లే ఆమె తమపై కక్షగట్టిందని ఆయన తెలిపారు. హరినాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...! "సిఐ అంజుయాదవ్ గతంలో నన్ను స్టేషన్‌కు పిలిపించుకుని రూ.30 వేలు డబ్బులు అడిగింది. డ్రైవర్‌తో మాట్లాడించింది నాకు అంత శక్తిలేదంటే ఒప్పుకోకుండా ఆరోజు నుంచి కక్షగట్టి ఈ రోజు వరకు వేధిస్తోంది. నా భార్యను కొట్టొద్దని సొంత కానిస్టేబుల్ వారిస్తున్నా వినకుండా ఆయనను కూడా కొట్టింది. ఆమె ఏ ఉద్దేశంతో హోటల్ పైకి వచ్చిందో తెలియదు. అంతా భగవంతుడు, పై అధికారులకే తెలియాలి. మిగిలిన హోటల్ వాళ్లు కూడా ఆమె గురించి చెప్పుకుంటున్నారు. నేను చెప్పేదైతే వాస్తవం... ఆమె గురించి రాజకీయ నాయకులు, పెద్దోళ్లందరికీ తెలుసు... తాజా ఘటనను మనసులో పెట్టుకొని నన్ను ఏంచేస్తుందో తెలియదు" అని భయాందోళన వ్యక్తంచేశాడు.

### ఆపరేషన్ చేయించుకున్నానని వేడుకున్నా...

## బూటుకాలితో గుండెలపై తన్నింది!

**రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధనలక్ష్మి**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి)



శ్రీకాళహస్తి వన్ టౌన్ సిఐ అంజుయాదవ్ చేతిలో చిత్రహింసలకు గురైన ఒట్టికుండల ధనలక్ష్మి ప్రస్తుతం తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా రు. 20రోజుల క్రితం పెద్ద ఆపరేషన్ చేయించుకున్న ఆమె గుండెలపైన, పొత్తికడుపునా అంజుయాదవ్ విచక్షణారహితంగా బూటుకాళ్లతో కొట్టడంతో తీవ్రం గా గాయాలపాలైన ధనలక్ష్మి... సిఐ తనను ఏవిధంగా హింసించింది చెబుతూ భోరున విలపించారు. "సిఐ అంజు యాదవ్ వచ్చీ రావడంతోనే నా సెల్ తీసుకుంది. నీ మొగుడెక్కడే అంటూ దురుసుగా మాట్లాడింది నాకు తెలీదు మేడమ్ అని చెప్పా... బూట్ కాల్‌తో తంతా నీకు తెలీదా అంటూ విరుచుకు పడింది. మేడమ్ పెద్దాపరేషన్ చేయించుకున్నా నన్నే మీ చేయొద్దని ప్రాథేయపడ్డా.. వినలేదు... బరబరా లాక్కెళ్లింది. మా కొడుకు వచ్చి అమ్మ ఆపరేషన్ చేసు కుంది, కొట్టొద్దని దణ్ణం పెట్టాడు. ఆమె వినలేదు. ఈడ్చుకెళ్లి రెండు కాళ్లు ఎత్తి నన్ను జీపులో పడేసింది. స్టేషన్‌కు తీసుకెళ్లి గుండెలపైనా, పొట్టపైన బూటు కాలితో తన్నింది...పొట్టపై మచ్చలు కూడా ఉన్నాయి. వంగదీసి బలంగా గుద్దేసింది... పోలీసు పవరంటే ఇప్పుడు చూపిస్తాచూడు... నీ మొగుడుకు నీకు ఎంత కొవ్వే అంటూ బూతులు తిట్టింది. సిఐ వచ్చినపుడు 10గంటలు కాలేదు... అయినా హోటల్ మూసేయా లంటూ హూంకరించారు. టెన్ అవు తున్నా హోటల్ మూయవా అంటూ నాపై విరుచ కుపడింది" అని ధనలక్ష్మి కన్నీరు మున్నీరయ్యారు.

# అంజుయాదవ్ కంటే బందిపోట్లే బెటర్!

- నెలవారీ టార్గెట్లతో ఎస్ఐలకు ముచ్చెమటలు
- మూడేళ్లలో అంజు సంపాదన రూ.40కోట్లు
- రేయిగుంట ఎయిర్ పోర్టు దగ్గర రూ.2 కోట్ల విల్లా
- అవినీతి సంపాదనతో భర్త ద్వారా రియల్ వ్యాపారం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి)

శ్రీకాళహస్తిలో ఓ అసహాయురాలైన చిరువ్యాపారస్తురాలిపై వన్ టౌన్ సిఐ అంజుయాదవ్ అరాచకం సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో ఈమె కథ ఏమిటని చైతన్యరథం ఆరా తీసినపుడు పలు ఆసక్తికరమైన, దిగ్భ్రాంతి గొలిపే వివరాలు తెలిశాయి. ఈమె నోరుతెరిస్తే ముఖ్యమంత్రి జగన్ పేరుజెప్పి సాటి పోలీసులను, పబ్లిక్ ను తరచూ బెదిరిస్తుంటారు. అసలు విషయమేమిటంటే పులివెందులలో జగన్ పిఎ రవియాదవ్ కు అంజు భర్త గంగాధర్ బంధువు. ఆయన అండ చూసుకునే ఆమె రెచ్చిపోతుంటారు. శ్రీకాళహస్తి అంజు యాదవ్ చరిత్ర గురించి ఏమూల అడిగినా కథలుకథలుగా చెబుతుంటారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రేణిగుంటతోపాటు పలు కీలకప్రాంతాల్లో పనిచేసిన అంజూయాదవ్ కలెక్షన్ కింగ్ గా పేరొందారు. లంచాలకోసం వివిధవ్యాపార వర్గాలను ఈమె బెదిరించే తీరుచూస్తే చంబల్ లోయలో బందిపోట్లను తలపిస్తుంది. తాను ఎంత చెబితే అంత ఇచ్చుకోవాలి... మరోమాట మాట్లాడే అవకాశం ఈమె వ్యాపారులకు ఇవ్వదు. ప్రస్తుతం ప్రతినెలా శ్రీకాళహస్తి వన్ టౌన్ పరిధిలో ఈమె వసూళ్ల టార్గెట్ రూ.50లక్షలు. దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగలు, పబ్బాలు వచ్చినపుడు ఈ టార్గెట్ రెట్టింపు అవుతుంది. ఈమెలో ఫ్రస్టేషన్ చూసిన వారెవరా నీతి,నిజాయితీలకు మారుపేరని భ్రమపడతారు. కానీ, ఆమె ఫ్రస్టేషన్ అంతా వసూళ్ల కోసం చేసే భయానకమైన డ్రామా అని తెలిశాక ముక్కున వేలేసుకుంటారు. గత మూడేళ్లలో సిఐగా అంజూయాదవ్ సుమారు రూ.40కోట్ల రూపాయల అక్రమ అస్తులు కూడబెట్టారు.

## ఎయిర్ పోర్టు సమీపంలో విల్లా!

సిఐ అంజూయాదవ్ భర్త గంగాధర్ రేణిగుంట ఎయిర్ పోర్టు సమీపంలో ఓ భారీ వెంచర్ వేసి గేటెడ్ కమ్యూనిటీ నిర్మించారు. ఇందులో అంజూ యాదవ్ కు రూ.2కోట్ల రూపాయల విలువచేసే విలాసవంతమైన విల్లా ఉంది. బినామీ పేర్లతో భూకబ్జాలు, సెటిల్ మెంట్లకు ఆమె పెట్టింది పేరు. కేవలం తన పరిధిలోనే గాక పక్క ప్రాంతాలకు కూడా వెళ్లి ఈమె సెటిల్ మెంట్లు చేస్తుంటారు. తాము కూడబెట్టి అవినీతి సొమ్మును భర్త గంగాధర్‌తో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయిస్తూ కోట్లకు పడగలెత్తారు. శ్రీకాకుళంలోని ఓ ప్రముఖ హొటల్ ఈమె సెటిల్మెంట్లకు అడ్డాగా ఉంది. ఈమె బాధ్యతలు స్వీకరించిన కొత్తల్లో దాదాపు మూడునెలలపాటు అదే హొటల్ లో బసచేశారు. కలెక్షన్ల వసూలుకు తమకు అచ్చివచ్చిన ఆ హొటల్ లోనే అన్ని సెటిల్ మెంట్లు చేస్తుంటారు. సిఐగా పోలీస్ స్టేషన్ కంటే ఈ హొటల్ లోనే ఆమె ఎక్కువ సమయం గడుపుతుంటారు. తిరుపతి సమీపంలో కరకంబాడీ వద్ద ఈమె భర్త ఒక భారీ వెంచర్ వేసి విలాసవంతమైన విల్లాలు నిర్మించగా, ఈమె తమ పరపతితో మార్కెటింగ్ చేశారు. అంజుయాదవ్ కు డిపార్ట్ మెంట్ ఇచ్చిన వాహనాలతోపాటు మరో రెండు విలాసవంతమైన సొంత కార్లు ఉన్నాయి. ఈమెకు ఓ సీనియర్ ఐపిఎస్ అధికారి అండదండలున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కారణంగా ఈమెపై అధికారులు సైతం అంజూయాదవ్ పేరుచెబితే హడలిపోతుంటారు. సన్నిహితుల వద్ద ఈమె తనకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆదర్శమని చెబుతూ ఉంటారు. ఈమె వ్యవహారం పరిశీలించాక అక్రమ సంపాదనలో జగన్‌ను ఆదర్శంగా తీసుకొని దోచుకుంటున్నట్లు తెలిసింది. ఈమెకు ఎంజిఎం కళాశాల సమీపంలో 7ఎకరాలు, బైపాస్ రోడ్డులో మరో 13ఎకరాలు విలువైన భూములు ఉన్నాయి. ఇవిగాక తిరుపతి నగరంలో సైతం పలు విలువైన స్థలాలు ఉన్నాయి. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి అండతో ఈమె అరాచకపర్వానికి అడ్డే లేకుండా పోయింది. అయితే ఒకానొక సమయంలో ఎమ్మెల్యే కుమార్తెపై సైతం ఈమె తమదైన శైలిలో బెదిరింపులకు దిగడంతో ఆయన అవాక్కయ్యారని వినికిడి. తాజాగా దసరా పండుగ సందర్భంగా అంజుయాదవ్ పెట్టిన టార్గెట్లతో శ్రీకాళహస్తి పట్టణంలో వ్యాపారులకు కంటిమీద కునుకులేకుండా పోయింది.

## అంజూ బాటలో మరికొందరు!

విలాసవంతమైన అంజూయాదవ్ జీవనశైలిని పరిశీలించిన మరికొందరు సిఐలు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నారు. శ్రీకాళహస్తి టుటౌన్ సిఐ భాస్కర నాయక్ ఏకంగా పోలీస్ స్టేషన్ నే సెటిల్మెంట్ కేంద్రంగా మార్చారు. ప్రతినెలా 10 సెటిల్మెంట్లు చేయాలని ఈయన టార్గెట్ గా పెట్టుకున్నారు. ఏర్పేడు సిఐ శ్రీహరిది కూడా ఇదే వరుస. మేం తల్చుకుంటే మీరు ఊళ్లలో తిరగలేరంటూ టిడిపి కార్యకర్తలు, నాయకులను తరచూ బెదిరిస్తూ ఉంటారు. ఎవరైనా ప్రశ్నిస్తే కుప్పంలో తాము పెట్టిన అక్రమ కేసులకు అక్కడి నేతలు ఎన్నిరోజులు జైల్లో ఉన్నారో తెలుసుకదా అని వార్నింగ్ ఇస్తున్నారు. మొత్తంగా తిరుపతి, పరిసర ప్రాంతాల్లో అధికార పార్టీ అండతో పోలీసు వ్యవస్థ అరాచకానికి చిరునామాగా మారింది.

# ఎమ్మెల్యే అండతోనే సిఐ అంజూ యాదవ్ దౌర్జన్యం!

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి ఆరోపణ



శ్రీకాళహస్తి: చిరు వ్యాపారయిన మహిళపై శనివారం దౌర్జన్యం చేసిన శ్రీకాళహస్తి సీఐ అంజూ యాదవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి అండచూసుకునే సి ఐ చలరేగిపోతున్నారని ఆయన ఆరోపించారు. 30 వేలు లంచం ఇవ్వనందుననే కిరాతకంగా ప్రవర్తించిం దని విమర్శించారు. జగన్ పాలనలో న్యాయం, నీతి చచ్చిపోయాయని చెప్పడానికి ఇదే తార్కాణం అన్నారు. రక్షించాల్సిన రక్షక భటులే భక్షించే పరి స్థితికి చేరారనేందుకు ఇంతకన్నా వేరే నిదర్శ నం అవసరం లేదన్నారు. మహిళ అన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా, మోకాళ్ళ వరకూ ఆమె చీర లాగిందని తెలిపారు. ఎదపై చీర కూడా లాగేసి వివస్త్రను చేసి జీపులో తోసి దారుణంగా ప్రవర్తిం చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మీ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శ నం అన్నారు. దుశ్శాసనుని తలపించిన ఇలాంటి మహిళా సీఐలు ఉన్నారంటే ప్రభుత్వం, హెూం మంత్రి సిగ్గుతో తలవంచుకోవా లని చెప్పారు. గతంలో రేణిగుంటలో ఒక మహిళ ఫిర్యాదు ఇవ్వడానికి వెళితే సిఐ బూటు కాలుతో తన్నిందని, అప్పటిలో ఎమ్మెల్యే ఆమెను కాపాడారని ఆరోపించారు. అలాగే సిఐ గతంలో టిడిపి, జనసేన నాయకులపై దౌర్జన్యం చేసిందని గుర్తుచేశారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ప్రవర్తిస్తున్న అంజూ యాదవ్ మీద తక్షణం చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. ఆమె రేణిగుంటలో పనిచేసినప్పుడు ఎమ్మెల్యే ఆశీస్సులతో, ఆమె భర్త ద్వారా ఇసుక అక్రమ రవాణా చేయించి లక్షలు గడించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని చెప్పారు.

# తెలుగుజాతి ముద్దుబిడ్డ బాలయోగి!





- బాలయోగి ఘాట్‌లో ఘనంగా జయంతి వేడుకలు
- అన్న క్యాంటీన్ ప్రారంభించిన హరీష్ మాధుర్
- పార్లమెంటు సెంట్రల్ హాలులో ఎంపిల నివాళి

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

కోనసీమలో ఓ అట్టడుగు దళిత కుటుంబంలో పుట్టిన అత్యున్నతమైన లోక్ సభ స్పీకర్ స్థాయికి ఎదిగిన తెలుగుజాతి ముద్దుబిడ్డ గంటి మోహన చంద్ర బాలయోగి 71వ జయంతి వేడుకలు ఆయన స్వస్థలమైన కోనసీమతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అమలాపురం శివార్లలోని బాలయోగి ఘాట్ వద్ద ఆయన కుమారుడు గంటి హరీష్ మాధుర్, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, పలువురు కోనసీమ ప్రముఖులు నివాళులర్పించారు. అనంతరం తన తండ్రి స్మారకార్థం టిడిపి సీనియర్ నేత హరీష్ మాధుర్ అమలాపురంలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, అమలాపురం ఇన్‌ఛార్జ్ ఐతాబత్తుల ఆనందరావు, మెట్ల రమణమూర్తి పాల్గొన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన బాలయోగి జయంతి కార్యక్రమంలో నర్సాపురం ఎంపి రఘురామ కృష్ణంరాజుతోపాటు పలువురు పార్లమెంటు సభ్యులు నివాళులర్పించారు. కాకినాడలో బాలయోగి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కొండబాబు, పిల్లి సత్తిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# బాలయోగి మళ్ళీ పుట్టాలి!

## గన్ని కృష్ణ ఆధ్వర్యంలో జయంతి

రాజమహేంద్రవరం: రాజకీయాలలో విలువలు అంతరించిపోతున్న నేటి పరిస్థితుల్లో బాలయోగి లాంటి నాయకులు మళ్ళీ పుట్టాలని గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఆకాంక్షించారు. దివంగత లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి 71వ జయంతి సందర్భంగా కంబాలచెరువు పార్కులో ఉన్న బాలయోగి కాంస్య విగ్రహం వద్ద గన్ని కృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బాలయోగి విగ్రహానికి గన్ని కృష్ణ,పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాల రాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు,తెదేపా నగర అధ్యక్షుడు రెడ్డి మణి,తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ,మాజీ ఫ్లోర్ లీడర్ రాచపల్లి ప్రసాద్,మాజీ కార్పొరేటర్ కప్పల వెలుగుకుమారి తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గన్ని కృష్ణ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకరుగా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. అదే సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దళిత వర్గానికి చెందిన ప్రతిభాభారతిని స్పీకర్‌గా చేసి దళితుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో చంద్రబాబు పనిచేశారని పేర్కొన్నారు. కార్యకర్త స్థాయి నుండి లోక్‌సభ స్పీకరుగా ఎదిగినా నమ్మిన సిద్ధాంతాల కోసం,విలువల కోసం పనిచేసిన నాయకుడు బాలయోగి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు యిన్న మూరి రాంబాబు,కోసూరి చండీప్రియ, కడలి రామ కృష్ణ, పాలవలస వీరభద్రం,జవ్వాది మురళీకృష్ణ, పార్టీ నాయకులు మజ్జి రాంబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, నిమ్మలపూడి గోవింద్, కుడుపూడి సత్తిబాబు, శీలం గోవింద్, గొర్రెల రమణ,జక్కంపూడి అర్జున్, మళ్ల వెంకట్రాజు, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, విశ్వనాధరాజు, గండేబత్తుల రామకృష్ణ, కవులూరి వెంకట్రావు, ఎండి అహ్మదున్నీసా,రావాడ సత్యనారాయణ, బొర్రా చిన్ని, సంసాని ప్రసాద్, కెవి శ్రీనివాస్, మజ్జి శ్రీనివాస్, కాకర్ల సుజనా, సింహాద్రి సతీష్, మహబూబ్ ఖాన్, రాయి అప్పన్న, వానపల్లి శ్రీనివాస్, బర్ల గిరిజ, నల్లం ఆనంద్, కాకర్ల రామారావు, దమర్ సింగ్ బ్రహ్మాజీ, జి.కొండబాబు, విజయమూరి సత్య నారాయణ, భీశెట్టి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



# పాలన గాలికొదిలి ప్రతిపక్ష నేతలపై కక్ష్యసాధింపా?

- ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించే అధికారం ఎవరిచ్చారు?
- బెదిరింపులకు భయపడం, పార్టీ కోసం ఎంతకైనా తెగిస్తాం
- శుక్రవారం వస్తే అక్రమకేసులు
- మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు



విశాఖపట్నం: తుగ్లక్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనను గాలికొదిలి, ప్రభుత్వ తప్పుల్ని ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తల మీద కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.... ప్రభుత్వ వైఫల్యాల్ని, జగన్‌రెడ్డి అవినీతిని ప్రశ్నించినవారి మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారు. పోలీసులు దౌర్జన్యంగా అర్ధరాత్రి ఇళ్ళకు మీదకొచ్చి దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. సీఐడీ డిపార్టమెంటు ఎవరి కోసం పని చేస్తుందో అర్ధం కాని పరిస్థితి. శనివారం, ఆదివారం కోర్టులు ఉండవు, బెయిల్ దొరకదన్న ఉద్దే శంతో శుక్రవారం వస్తే చాలు ఎవరో ఒకరి మీద అక్రమకేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ముఖ్య మంత్రి ఏ పని చేబితే ఆ పని చేయడం తప్ప పోలీసులకు వేరే పని లేదు. గతంలో చింతకాయల విజయ్‌పై సీఐడీ పోలీసులు కేసు పెడితే హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. మళ్ళీ అతన్ని ఎందుకు వేధిస్తున్నారు? హైదరాబాద్‌లో సీఐడీ పోలీసులు చింతకాయల విజయ్ ఇంటి దగ్గర రాత్రి నుంచి ఉన్నారు. ఉదయాన్నే అతని డ్రైవర్‌ని కొట్టి అపార్టమెంటులోకి దౌర్జన్యంగా ప్రవేశించారు. వాళ్లు విజయ్ లేరని చెప్పినా వినకుండా దురుసుగా ప్రవర్తిస్తూ ఇంట్లోకి వెళ్లారు. ఇంటి యజ మానులు లేకుండా లోపలికి వెళ్లే అధికారం సీఐడీ పోలీసులకు ఎవరిచ్చారు? ఇల్లంతా సోదాలు చేశారు. డ్రైవర్‌ని కొట్టడం, మహిళల్ని బెదిరించడం, చిన్న పిల్లలని కూడా చూడకుండా తండ్రి ఎక్కడ ఉన్నాడో చెప్పాలని బెదిరించడం జగన్‌రెడ్డి రాక్షసత్వానికి అద్దం పడుతున్నాయి. జగన్‌రెడ్డి ప్రతాపం ఏమైనా ఉంటే మాపై చూపించాలని, చిన్న పిల్లల్ని ఫోటోలు తీసి బయపెట్టడమేంటి?. ఫోటోలు తీయడానికి అనుమతి ఎవరు ఇచ్చారు?. ఇంటిని సోదా చేయాలంటే నోటీసు ఇవ్వాలి. అవేవి లేకుండా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి సోదాలు ఎలా చేస్తారు? సీఐడీ సునీల్‌కి అయినా బుద్ధి, ఆలోచన శక్తి ఉండాలి కదా.

## సీఎం ఏది చెబితే అది చేయడమేనా?

ముఖ్యమంత్రి ఏది చెబితే అది చేసేయడమేనా? రాష్ట్రంలో అనేక మంది దోపిడి దారులు ఉన్నారు. అందులో మీ ముఖ్యమంత్రే పెద్ద దోపిడి దారుడు, మంత్రులు చాలా మంది ఉన్నారు. దమ్ముంటే వాళ్ల మీద ప్రతాపం చూపండి. తమకు టీడీపీ ప్రాణం, ఎన్టీఆర్ అంటే అభిమానం. ఆ పార్టీలో ఉన్నందున ప్రతిపక్షంగా ప్రశ్నించే హక్కు మాకుంటుంది. విజయ్ పిల్లల్ని ఫోటోలు తీసినట్టే ముఖ్యమంత్రి ఇంట్లోకి వెళ్లి వాళ్ల ఆడపిల్లల ఫోటోలు తీస్తారా? ముఖ్యమంత్రిలా మేం ఏమి జైల్లో లేం. ఏం తప్పు చేశామని అరెస్ట్ లు చేస్తారు? ఒక వేళ అరెస్ట్ చేయాల్సి వచ్చినా ఏ సెక్షన్ కింద ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారో నోటీసు ఇవ్వాలి. మీరు బెదిరింపులకు పాల్పడితే బెదిరిపోతాం అనుకున్నారా?. పార్టీ కోసం, మా కార్యకర్తల కోసం ఎంతైనా తెగిస్తాం. పోలీసులు, సీఐడీకి బయపడే ప్రసక్తే లేదు. రాష్ట్రంలోని ప్రజలంతా జగన్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు పోతుందా అని ఎదురు చూస్తున్నారు. ఇసుక, మద్యం దోపిడి చేస్తున్నారు. రాష్ట్రంలోని సహజ వనరుల్ని దోచేసి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు. చదువుకునే పిల్లల భవిష్యత్తు అధ్వాన్న చేశారని అయ్యన్న పాత్రుడు ఆవేదన వ్యక్తం చేశారు.

# దిగజారిపోతున్న సీఐడీ వ్యవహారశైలి

## టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య




అమరావతి: రోజు రోజుకు రాష్ట్ర సీఐడీ వ్యవహార శైలి దిగజారిపోతోందని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీరి చర్యలతో పోలీసుల ప్రాభవం మసకబారిపోతున్నదని శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైద్రాబాద్‌లో విజయ్ ఇంటికి వెల్లడం, ఐడీ కార్డులు కూడ చూపించకుండా ఇంట్లో వున్న పని వారిని, చిన్న పిల్లలను భయ భ్రాంతులను చేయడము అంతా కూడా అరాచకంగా, నేర పూరితంగా ఉందని మండిపడ్డారు. అపార్ట్‌మెంట్‌లోని వారిని కూడా బెది రించడం ఏమిటని ప్రశ్నించారు. మళ్లీ వచ్చి సీసీటీవీ ఫుటేజీని ధ్వంశం చేయాలని ప్రయత్నించడం.. ఇవన్నీ శిక్షార్హమైన నేరాలన్నారు. తెలంగాణా పోలీసులు వెం టనే ఆంధ్రా సీఐడీ పోలీసులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# జగన్‌రెడ్డి పెంపుడు చిలక ఏపీ సీఐడీ

- తప్పుడు కేసులు, బెదిరింపులు, దాడులే దాని పని
- సోషల్ మీడియాలో పోస్టు పెడితే తప్పుడు కేసులా?
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి: చట్ట బద్ధంగా, న్యాయ సూత్రాలకు అనుగుణంగా పని చేయాల్సిన ఏపీ సీఐడీ చట్ట వ్యతిరేక వ్యవస్థగా మారిపోతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి ఆడమన్నట్లు ఆడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు దిగుతోందని శనివారం ఆయన ఒక ప్రటనలో మండిపడ్డారు.అయిదు సంవత్సరాల పిల్లల్ని కూడా బెదిరించే స్థాయికి దిగజారిపోవడం జగన్‌రెడ్డి అరాచక, నియంతృత్వ పోకడలకు నిదర్శ న ఓమన్నారు.

టీడీపీ నేత చింతకాయల విజయ్‌పై అక్రమ కేసు నమోదు చేయడమే కాకుండా, ఎలాం టి నోటీసులు ఇవ్వకుండా, ఇంట్లో బీభత్సం సృష్టిం చడం దుర్మార్గ చర్యగా పేర్కొన్నారు. ప్రజా స్వామ్య బద్ధంగా ఏర్పాటైన వ్యవస్థ పౌరహక్కుల్ని కనీసం గౌరవించకపోవడం బాధాకరమన్నారు. జగన్‌రెడ్డి మాటలు విని గుడ్డిగా ముందుకు వెళ్తే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు తప్పవనే విషయాన్ని సీఐడీ అధికారులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. గతంలో జగన్‌రెడ్డి మాటలు విన్న వారంతా ప్రస్తు తం కోర్టు కేసులు, జైలు శిక్షలతో పశ్చాత్తాపపడు తున్న విషయం గుర్తుచేశారు. జగన్ మాట విని తప్పుడు కేసులు పెట్టి వేధించే ప్రతిఒక్కరూ భవిష్యత్తులో పశ్చాత్తాప పడకతప్పదన్నారు. తప్పుడు కేసు లపై కోర్టుల్లో పోరాడతామని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# వచ్చేది టీడీపీ ప్రభుత్వమే పోలీసుల లెక్కలు తేలుస్తాం!

- ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?
- చింతకాయల విజయ్ ఏం తప్పు చేశారు?
- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్



అమరావతి: వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని, చటవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసుల లెక్కలు తేలుస్తామని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... వైసీపీ ప్రభుత్వ వైఫల్యాల్ని, జగన్‌రెడ్డి దోపిడీని సోషల్ మీడియాలో ఎండగడుతున్నవారిపై సీఐడీ పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. వైసీపీ అరాచకాల పై పోరాటం చేస్తున్నందుకే చింతకాయల అయన్న పాత్రుడు, చింతకాయల విజయ్‌ని ఈ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోంది. అనుమతి లేకుండా పోలీసులు విజయ్ ఇంట్లోకి ఎలా వెళ్లారు? ఇంట్లో కుటుంబ సభ్యుల్ని, పిల్లల్ని భయభ్రాంతులకు గురి చేయడం, పని వాళ్లని అరెస్ట్ చేసే ప్రయత్నం చేయడం దుర్మార్గం. ఇటువంటి అరెస్ట్‌లు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని హైకోర్టు ఎన్నో సార్లు చెప్పింది. సోషల్ మీడియాకి సంబంధించి మనమేం చర్యలు తీసుకోలేమని సుప్రీం కోర్టులో అటార్నీ జనరల్ చెప్పారు. స్వయంగా జస్టిస్ చలమేశ్వర్ ఈ సెక్షన్‌ని రూల్ అవుట్ చేయాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం కోర్టు ఆదేశాల్ని పాటించటం లేదు. న్యాయస్థానాల్ని, రాజ్యాంగాన్ని పక్కనపెట్టి నేను చెప్పిందే వేదం అన్నట్లు జగన్‌రెడ్డి వ్యవహరిస్తూ ప్రజలని భయపెట్టి పరిపాలనసాగిస్తున్నారు.

## నిరంకుశ పాలనకు కాలం చెల్లుతుంది

ఇటువంటి నిరంకుశత్వ పాలనకు కాలం చెల్లుతుంది. ఏపీ నుంచే పొరుగు రాష్ట్రాలకు గంజాయి సరఫరా అవుతోందని తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులుచెప్పారు. దానిపై ఆనంద్‌బాబు మాట్లాడితే నోటీసులు ఇవ్వడం ఎంత వరకు సమంజసం? మీ పాలన సరిగా లేదన్నందుకు రైతు మీద, వ్యాపారి మీద దాడి చేయడం దుర్మార్గం. ఇటువంటి పాలన తీరుతోనేనా అభివృద్ధి, ప్రగతి సాధించామని గొప్పలు చెప్పుకుంటున్నారు. సీఎం అసెంబ్లీ సాక్షిగా ప్రతినిత్యం అబద్ధాలను వల్లెవేశారు. అబద్ధాలు మాట్లాడిన మీ మీద ఎక్కడైనా కేసులు నమోదయ్యాయా? టీడీపీ కార్యకర్తలపై, సామాన్య ప్రజలపై దాడులు చేసినా వైసీపీ వారికి పోలీసులు ఏనాడైనా నోటీసులిచ్చారా? ఏపీలో హైకోర్ట్ ఉత్తర్వులు ఇస్తే అమలు చేయలేని పరిస్థితి. చివరకు సీబీఐని భయపెడుతున్నారు.

## మండల్ విగ్రహఏర్పాటును అడ్డుకున్న దుర్మార్గ ప్రభుత్వం

వ్యవస్థలన్నిటిని నాశనం చేసి నియతృత్వ పోకడతో పాలన సాగిస్తున్నారు. బీసీ వర్గానికి చెందిన మండల్ విగ్రహ ఏర్పాటును అడ్డుకుని దిమ్మెను పగులగొట్టిన దుర్మార్గ ప్రభుత్వం జగన్‌రెడ్డిది. బీసీలకు ఇచ్చే మర్యాద ఇదేనా? గతంలో చింతకాయల విజయ్‌పై ఎటువంటి చర్యలు తీసుకోడానికి వీల్లేదని కోర్టు చెప్పింది. కానీ, మళ్లీ పోలీసులు అతని ఇంటి మీదకు అర్ధరాత్రి వెళ్లారంటే ఇంతకన్నా అన్యాయం ఇంకోటి ఉంటుందా? రేపు అధికారంలోకి వచ్చేది టీడీపీ ప్రభుత్వమే, వైసీపీకి తొత్తులుగా మారి చట్టాన్ని ఉల్లఘింస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తప్పవు. గతంలో ఉన్న డీజీపీని, ప్రిన్సిపల్ సెక్రటరీని, చీఫ్ సెక్రటరీని హైకోర్టు అనేకసార్లు మొట్టికాయలు వేసింది. అయినా అధికారులకు బుద్ధి రావటం లేదు. ఇప్పుడున్న డీజీపీ సైతం కోర్టు మెట్లెక్కి బోనులో నిలబడి సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. సుప్రీం కోర్టులో అర్నేష్‌కుమార్ జడ్జిమెంట్‌లో చాలాస్పష్టంగా కొన్ని సూచనలు చేశారు. సుప్రీం కోర్టు కూడా ఎన్నోసార్లు 41ఎ నోటిసులు లేకుండా అరెస్టులుచేయొద్దని స్పష్టం చేసింది. ఏడేళ్లలోపు శిక్ష ఉన్న సెక్షన్లు నమోదు అయితే ఖచ్చితంగా 41ఎ నోటిసులు ఇవ్వాలని చెప్పింది. అంకబాబు అరెస్ట్ కు సంబంధించి మెజిస్ట్రేట్ 41ఎ నోటీసు ఇచ్చారా అని ప్రశ్నించారు. రిఫ్యూజ్ చేశారని సమాధానమిస్తే, దానికి ఆధారాలు ఉన్నాయా అని కోర్టు అడిగింది. దానికి సమాధానం ఇవ్వకపోయే సరికి వివరణ ఇవ్వాలని కోరిన మెమోని గుర్తు తెచ్చుకోవాలి. ఇంత జరుగుతున్నా పోలీసుల తీరు మారట్లేదు.

## తీరు మార్చుకోకపోతే మూల్యం చెల్లించుకోకతప్పదు

ప్రజలను భయపెట్టడానికి నిరంకుశత్వంతోనే పాలన చేస్తాననడం తప్పు. మీ తీరు మార్చుకోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఈ ప్రభుత్వానికి చట్టాన్ని గౌరవించడం తెలీదు. చింతకాయల విజయ్ ఏం నేరం చేశాడని అర్ధరాత్రి ఇంటి మీదకు వెళ్లారు? 41ఎ నోటిసు ఎందుకు ఇవ్వలేదు?. అతను ఇంట్లో లేదని పసిపిల్లలని, పనివాళ్లని భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గం. వర్గాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి అగ్నిగుండంలా రాష్ట్రాన్ని మారుస్తున్నారు. ఇందుకేనా మీరు 151సీట్లు గెలిచింది. మంది గెలవడం కాదు, మందలా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి, మాఫియా మయం అయి పోయింది. ప్రజా చైతన్యం కోసం మేం చేస్తున్న ఉద్యమాన్ని జగన్‌రెడ్డి ఆపలేరు. సమయం వచ్చినప్పుడు మీరు చేసిన ప్రతిధానికి లెక్కకు లెక్కచెబుతాం. మేం స్వయాన డీజీపీకి వినతి పత్రం ఇచ్చినా ఎటువంటి చలనం లేని పోలీసు వ్యవస్థ, ప్రభుత్వం. కానిస్టేబుల్ నుంచి పైస్థాయి అధికారి వరకు యధారాజాతథా కేడర్ అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని ఆలపాటి రాజా మండిపడ్డారు

# చింతకాయల విజయ్ చేసిన తప్పేంటో చెప్పాలి

- బీసీ నేతలను టార్గెట్ చేసి భయపెడుతున్నారా?
- సీఐడీ పోలీసులను ప్రశ్నించిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాజు



అమరావతి: సీఐడీ పోలీసులు వ్యవహరిస్తున్న తీరు ప్రజలు అసహ్యించుకునేలా ఉందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రోగ్రామ్స్ కమిటీ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు మండి పడ్డారు. సీఐడీ అధికారులు అధికారపార్టీ అడుగులకు మడుగులొత్తడంలో లీనమైపోయారని శనివారం ఆయన ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌ను అక్రమంగా అరెస్టు చేయాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.

గతంలో ఇంటిగోడ కూల్చి ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. నేరుగా ఇంటికి ఎందుకు వెళ్లారో, కేసు ఏంటో చెప్పకుండా పోలీసులు ఇష్ట మొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసుల వికృత చేష్టలను తీవ్రంగా ఖండించారు. ఖాకీ చొక్కాలకు కళంకం తెస్తున్నారన్నారు. విజయ్ చేసిన తప్పేంటి? నోటీసులు ఇవ్వడానికి వెళ్లి, ఇంట్లోకి దూరి కుటుంబ సభ్యులను బెదిరిస్తారా? అని నిలదీశారు. బీసీ నేతలను టార్గెట్‌చేసి భయపెట్టాలని చూస్తున్నారా అని అడిగారు.

సమాచారం లేకుండా, ఎవరో చెప్పకుండా ఇంట్లో సోదాలు నిర్వహించే హక్కు పోలీసులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. పరిధి దాటి వ్యవహరిస్తే చట్టం ముందు చేతులు కట్టుకొని నిలబడవలసి ఉంటుందని హెచ్చరించారు. చిన్నపిల్లన్న కనికరం కూడా లేకుండా వారిని కూడా బెదిరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థను అడ్డంపెట్టుకుని బీసీల గొంతు నొక్కే విధంగా ఈ ముఖ్యమంత్రి ప్రయత్నించడం దుర్మార్గమని మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు.

# గంజాయిరవాణాలో నెం.1 గా నిలిపిన జగన్

## యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ



గుంటూరు: తాను సిఎంగా ప్రమాణ స్వీకారం చేసేరోజున ముఖ్యమంత్రి జగన్ దేశం మొత్తం ఎపి వైపు చూసేలా చేస్తానని చెప్పిన మాటలను నేడు గంజాయిరవాణాలో చేసి చూపించాడని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ ఎద్దేవా చేశారు. గుంటూరులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో(ఎన్ సిబి) రిపోర్టులో దేశం మొత్తమ్మీద గంజాయి ఎపిలోనే ఎక్కువ రవాణా జరుగుతున్నట్లు చెప్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత ఏడాది అక్టోబర్ ఒకటో తేదీన గంజాయిపై మేంసవాల్ విసిరిన రోజేయాధృచ్ఛికంగా నేడుగంజాయి రవాణాలో ఎపి నెం.1గా నిలిచి వార్తల్లోకెక్కిందన్నారు. అక్టోబర్ 1, 2021న తమ పార్టీ జాతీయఅధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆధ్వర్యంలో చింతకాయల విజయ్, శ్రీరామ్ చినబాబు, మద్దిపాటి వెంకట్రాజు, తాము వైసిపి నేత సామినేని ఉదయభానుకు డ్రగ్ టెస్ట్‌పై ఒక చాలెంజ్ విసిరామని తెలిపారు. ఉదయభాను కుమారుడు గంజాయి రవాణా చేస్తూ తెలంగాణా బార్డర్‌లో పట్టుబడగా...తాము సవాల్ విసిరి తామంతా హైదరాబాద్ లోని డ్రగ్ టెస్ట్ సెంటర్‌కు వెళ్తే అక్కడకు రాకుండా వైసిపి నేతలు తోకముడిచారన్నారు. ఆ తర్వాత అక్టోబర్ 6వ తేదీన పట్టాభితోపాటు మేమంతా కాకినాడ వెళ్లాం.ఒకబోటులో మత్తుపదార్థాలు ఉన్నాయని సమాచారంతో వెళ్లగా... ఎమ్మెల్యే ద్వారంపూడి రౌడీలతో మాపై దాడిచేసే ప్రయత్నంచేశారు.అమాయక మత్స్యకారులను రెచ్చగొట్టారని ఆరోపించారు.అక్టోబర్ 18న గంజాయిపై మాజీమంత్రి నక్కా ఆనందబాబు ప్రెస్ మీట్ పెడితే అక్టోబర్ 19, 2021న కేంద్ర కార్యాలయంలోపై దాడిచేశారు. గంజాయి హబ్‌గా ఎపిని మార్చారని మేం ఆరోజు నుంచే చెబుతున్నాం. ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే గంజాయి సాగు జరుగుతోంది. దేశం మొత్తమ్మీద 7.5లక్షల కిలోల గంజాయి పట్టుబడితే.. అందులో 2లక్షల కిలోలు ఎపిలోనే పట్టుబడటం ఇందుకు నిదర్శనమన్నారు. సిఎం కనుసన్నల్లోనే రాష్ట్రంలోగంజాయి సాగుజరుగుతోంది. ఎన్‌సిబి విడుదల చేసిన నివేదికే ఇందుకు ఆధారం అక్రమార్జన కోసం యువత భవిష్యత్ వైసిపి నేతలు నాశనం చేస్తున్నారని బండారు వంశీకృష్ణ పేర్కొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో గిరిజనులకు తీవ్ర అన్యాయం

## టీడీపీ ఎస్టీ సెల్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ



గుంటూరు: వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని టీడీపీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలపై గొప్పలు చెప్పుకుంటూ ప్రకటనలు ఇస్తున్నారని శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకాలను 2019 ఏప్రిల్ 1 నుంచి పెళ్ళి చేసుకున్న యువతీ యువకులందరికీ ఉన్న బకాయిలతోపాటు అందించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ మూడున్నరేళ్లలో వివాహాలుజరిగిన లక్షా 88వేల మంది జంటలకు ఈపథకాన్ని వర్తింపజేయాలన్నారు. 2018లో తెలుగుదేశం ప్రభుత్వం ఈపథకాన్ని ప్రవేశ పెట్టినప్పుడు 2014నుంచి వివాహం చేసుకున్న వారందరికీ ఈపథకాన్ని అమలు చేసినట్లు గుర్తు చేశారు.

**లబ్దిదారుల సంఖ్య తగ్గించడానికే టెన్త్ ఉత్తీర్ణత నిబంధన**

అనేక షరతులతో ఇప్పుడు ఈ పథకాన్ని లబ్దిదారులకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి చేసింది లబ్దిదారుల సంఖ్యను తగ్గించడానికి కాదాఅని ప్రశ్నించారు.కులాంతర వివాహాలు చేసుకునేవారిని ప్రోత్సహించేందుకు 2014కు ముందున్న ప్రభుత్వాలన్నీ కలిపి రూ.7 కోట్లు ఇస్తే, ఒక్క టీడీపీ ప్రభుత్వం అయిదేళ్లలో రూ.82కోట్లు ఇచ్చినట్లు వివరించారు. ఈ మూడున్నరేళ్లలో కులాంతర వివాహాల ప్రోత్సాహం కోసం ఒక్క రూపాయి అయినా ప్రభుత్వం ఇచ్చిందా అని అడిగారు. 19.09.2019న ఇచ్చిన జీవోలో 02.04.2020 నుంచి పెళ్ళికానుక అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ఎందుకు మాట మార్చారని ప్రశ్నించారు. ఆ జీవోలో భవన నిర్మాణ కార్మికులకు రూ.లక్ష చొప్పున సాయం చేస్తామని చెప్పి ఇప్పుడు దానిని రూ.40 వేలకు ఎందుకు పరిమితం చేశారని మేడా రామకృష్ణ జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు.



విజయ్ పట్ల కక్షపూరితంగా

# వ్యవహరిస్తున్న ప్రభుత్వం

## టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్

అమరావతి: టీడీపీ బీసీనేత చింతకాయల విజయ్ పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్ మండిపడ్డారు. సీఐడీ పోలీసులు విజయ్ ఇంటి తలుపులు బద్దలు కొట్టుకుని వెళ్లి డ్రైవర్‌ని కొట్టడం, అభం శుభ తెలియని చిన్న పిల్లల్ని బెదిరించడం అన్యాయమని శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్‌కి కుటుంబం లేదా అని ప్రశ్నించారు. సీఐడీ పోలీసులు శని వారం, ఆదివారం మాత్రమే పనిచేస్తారా, వీళ్లేమైనా వీకెండ్ పోలీసులా అని ప్రశ్నించారు. పోలీసులు గం జాయి అక్రమ రవాణా, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై దృష్టి పెట్టకుండా టీడీపీ నేతల్ని వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అయ్యన్న పాత్రుడిపై 12 కేసులు పెట్టారు, ఇంటి గోడ కూల్చారని పేర్కొన్నారు. పోలీసులు ప్రజల కోసం పనిచేస్తు న్నా ఓరా? వైసీపీ కోసం పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు. సునీల్‌కు మార్‌పై ప్రవేట్ కేసులు వేస్తామని దూండి రాకేష్ హెచ్చరించారు.

# సీఐడీ పోలీసులు దోపిడీ దొంగల్లా వ్యవహరించడం దుర్మార్గం

## తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు



అమరావతి: సీఐడీ పోలీసులు చింతకాయల విజయ్ ఇంట్లోకి దోపిడీ దొంగల్లా ప్రవేశించటం దుర్మార్గం అని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు పేర్కొన్నారు. విజయ్ పిల్లలపై పోలీసులు దాడి చేసినట్లు జగన్‌రెడ్డి పిల్లలపై దాడి చేస్తే ఊరుకుంటారా అని శనివారం ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ జగన్‌రెడ్డి చెప్పినట్లు వింటే భవిష్యత్‌లో పొరుగు రాష్ట్రాలకు పారిపోక తప్పదని హెచ్చరించారు. బీసీలను వేధిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి పాడె కట్టేందుకు బీసీలంతా సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

## జాతీయం

## NATIONAL NEWS

### తాజ్‌మహల్ చరిత్ర తేల్చమని

# సుప్రీంకోర్టులో పిటిషన్



న్యూఢిల్లీ : తాజ్‌మహల్ నిర్మాణం, దాని చరిత్ర చరిత్రపై అధ్యయనానికి ఓ నిజ నిర్ధరణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ డాక్టర్ రజనీష్ సింగ్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశా రు. దాని చరిత్రపై స్పష్టత ఇచ్చి వివాదాలకు తెర దించాలని కోరారు. తాజ్‌మహల్‌ను షాజహాన్ నిర్మించినట్లు శాస్త్రీయ ఆధారాలేవీ లేవని పేర్కొన్నా రు. ఇదే విషయమై ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 12న తోసిపు చ్చింది. రజనీష్ సింగ్ గతంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టీ)కి సమాచార హక్కు కింద దరఖాస్తు చేశారు. మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన భార్య కోసం తాజ్ మహల్ నిర్మించినట్లు ప్రాథమిక ఆధారాలు అందుబాటులో లేవని ఎన్సీఈఆర్టీ తెలిపింది. పిటిషనర్ ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు కూడా ఆయన సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశారు. అది కూడా సంతృప్తికరమైన సమాధానాన్ని ఇవ్వలేదు. మొఘల్ దురాక్రమణదారులు, దండయాత్ర చేసినవారు నిర్మించిన కట్టడాలను చారిత్రక కట్టడాలుగా ప్రకటించడం పట్ల రజనీష్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల బరిలో ఖర్గే, శశి ఇద్దరే

### త్రిపాఠి నామినేషన్ తిరస్కరణ ◆ మల్లికార్జున ఖర్గే గెలుపు ఖాయం





న్యూఢిల్లీ: ఈ నెల 17న జరగ నున్న కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి ఇద్దరు మాత్రమే మిగిలారు. ఆ పార్టీ సీనియర్ నేతలు, ఎంపీలు మల్లికార్జున ఖర్గే, శశి థరూర్ మాత్ర మే పోటీలో ఉన్నారు. జార్ఖండ్ మాజీ మంత్రి కేఎన్ త్రిపాఠి నామినేషన్‌ను తిరస్కరించారు. నామినేషన్ ప్రక్రియ లో మొత్తం 20 దరఖాస్తులు వచ్చిన ట్లు ఏఐసీసీ సెంట్రల్ ఎలక్షన్ అథా రిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ చెప్పా రు. న్యూఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఖర్గే 14సెట్లు, శశిథరూర్ ఐదు దాఖలు చేసినట్లు తెలిపారు. త్రిపాఠిని ప్రతిపాదించిన వారిలో ఒకరి సంతకం సరిపోలలేదని, మరొకరి సం తకం రిపీట్ కావడంతో అతని నామినేషన్‌ను తిరస్కరించినట్లు మిస్త్రీ పేర్కొన్నారు. ఈనెల 4వరకు నామినేషన్ల ఉప సంహరణకు అవకాశం ఉంది.

**రేసులో ఖర్గే ముందంజ**

మల్లికార్జున ఖర్గే రాజ్యసభలో ప్రతిపక్ష నేత పదవికి శనివారం రాజీనామాచేశారు. పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి తన రాజీనామా లేఖను పంపారు. వన్ లీడర్ వన్‌పోస్ట్ అన్న కాంగ్రెస్ ఉదయపూర్ తీర్మానానికి అనుగుణంగా ఆయన రాజీనామా చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఖార్గేకు గాంధీ కుటుంబం మద్దతు ఇస్తుండడంతో పార్టీ అధ్యక్షుడిగా ఆయనే నెగ్గే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఖార్గేను అశోక్ గెహ్లాట్, దిగ్విజయ్‌సింగ్, ప్రమోద్ తివారీ, పీఎల్ పునియా, పవన్‌కుమార్ బన్సాల్,ముకుల్ వాస్నిక్‌తోపాటు జీ23 నేతలు ఆనంద్‌శర్మ, మనీష్ తివారీలు కూడా బలపరుస్తున్నారు.దాంతో తాను ఈఎన్నికల్లో తప్పకుండా గెలుస్తానని ఖర్గే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# బాలికపై అత్యాచారం కేసులో 142 ఏళ్ల శిక్ష



తిరువనంతపురం: పదేళ్ల బాలికపై రెండేళ్లపాటు అమానుషంగా అత్యాచారం చేసిన 41 ఏళ్ల ఆనందన్ అనే వ్యక్తికి కేరళలోని పాతనంతిట్టలోని పోక్సో కోర్టు 142 సంవత్సరాల కఠినకారాగార శిక్ష విధించింది. రూ.5 లక్షల జరిమానా కూడా విధించింది. ఈ జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడేళ్లు జైలు శిక్ష అనుభవించాలని కోర్టు తెలిపింది. పోక్సో కోర్టు ప్రిన్సిపల్ జడ్జి జయకుమార్ జాన్ ఈ తీర్పు చెప్పారు. కవియూర్‌కు చెందిన బాబు అలియాస్ పీఆర్ ఆనందన్ బాలికను అత్యాచారం చేసినట్లు తిరువళ్ల పోలీసులు మార్చి 20, 2021న కేసు నమోదుచేశారు. ఆ బాలిక బంధువైనబాబు ఆ బాలిక,బాలిక తల్లిదండ్రులతో కలిసి కవియూర్ పులియాలలో ఒకేఇంట్లో ఉండేవాడు. తల్లిదండ్రులు లేనిసమయంలో బాబు బాలికపై అత్యాచారానికి పాల్పడేవాడు. 2019నుంచి 2021 వరకూ అనేక సార్లు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. చిన్నారి రాత్రుళ్లు ఏడవడం గమనించిన తల్లివిషయం ఏమిటో అడిగి తెలుసుకుంది.ఆచిన్నారి జరిగిన విషయమంతా తల్లికి వివరించింది. ఆమె భర్తకు చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదుచేశారు.పోలీసులు బాబుపైపోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున ప్రిన్సిపల్ పోక్సో ప్రాసిక్యూటర్ అడ్వకెట్ జాసన్ మాథ్యూస్ వాదనలు వినిపించారు. మెడికల్ రికార్డులు,ఇతర ఆధారాలన్నీ ప్రాసిక్యూషన్‌కు అనుకూలంగా ఉన్నాయి. దాంతో బాబుకు న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు.




### యుఎన్ యావియేషన్ కౌన్సిల్‌లో
## స్థానం కోల్పోయిన రష్యా

మాంట్రియల్: ఉక్రెయిన్‌పై దాడి తర్వాత రష్యా యుఎన్ ఏవియేషన్ కౌన్సిల్ స్థానాన్ని కోల్పోయింది. ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత మాస్కోను జవాబుదారీగా ఉంచాలనుకునే పాశ్చాత్య శక్తులకు తాజా పరిణామాలు ఊత మిచ్చేలా ఉన్నాయి. రష్యా శనివారం ఐక్యరాజ్యసమితి ఏవియేషన్ ఏజెన్సీ పాలక మండలికి తిరిగి ఎన్నిక కావడానికి తగినన్ని ఓట్లను గెలుచుకోవడంలో విఫలమైంది.

అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ICAO) 36-దేశాల పాలక మండలిలో కొనసాగేందుకు అవసరమైన ఓట్లను మాంట్రియల్‌లో యుఎన్ అసెంబ్లీ సమావేశమయ్యే సమయానికి కోల్పోయింది. అదనపు ఓటుకోసం రష్యా విఫలప్రయత్నాలు చేసిన తర్వాత ఓటింగ్ ఫలితాలపై శనివారం విధానపరమైన సమీక్షను ప్రారంభించాయి. అసెంబ్లీ అధ్యక్షుడు, దక్షిణాఫ్రికా పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ పాపీ ఖోజా మాట్లాడుతూ ఇదొక మంచి పరిణామమని పేర్కొన్నారు. మన దేశాల్లో ఓట్లు ఉన్నప్పుడు ఫలితం మనకు నచ్చకపోతే మేము మరో ఓటు అడగము అని ఫ్రెంచ్ ప్రతినిధి అసెంబ్లీలో చెప్పారు. రష్యా, G 7, చైనా, బ్రెజిల్, ఆస్ట్రేలియాతో పాటు ICAO యొక్క 36-సభ్యదేశాలు కౌన్సిల్‌లో వాయు రవాణాలో ప్రధాన ప్రాముఖ్యత కలిగిన రాష్ట్రాలుగా ఉన్నాయి. ఓటింగ్ ఫలితం గురించి మేము విచారం వ్యక్తం చేయాలనుకుంటున్నామని రష్యా ప్రతినిధి చెప్పారు. మేము దీనిని పూర్తిగా రాజకీయ చర్యగా చూస్తాం, పౌర విమానయాన రంగంలో రష్యా యొక్క స్థానాన్ని తాజా పరిణామాలు ప్రభావితం చేయజాలవని అన్నారు. మాస్కో ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత యూరోపియన్ యూనియన్‌లోని మొత్తం 27 మంది సభ్యులతో సహా 36 దేశాలకు చెందిన విమానయాన సంస్థలకు రష్యా తన గగనతలాన్ని మూసివేసింది. రష్యా వందలాది విదేశీ జెట్‌లను అక్రమంగా జప్తు చేసిందని పశ్చిమ దేశాలు చెబుతున్నాయి. మాస్కో ఈ అభియోగాన్ని ఖండించింది. ఓటింగ్‌కు ముందు రష్యా కౌన్సిల్‌కు తిరిగి ఎన్నికవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు కెనడా, యూరప్ లు తెలిపాయి. కెనడా రవాణా మంత్రి ఒమర్ అల్గాబ్రా రాయిటర్స్ తో మాట్లాడుతూ రష్యా జవాబుదారీగా ఉండటం చాలా ముఖ్యమని అన్నారు.



# కాబూల్ క్లాస్ రూమ్‌లో ఆత్మాహుతి పేలుడు
## 100మందికి పైగా విద్యార్థుల దుర్మరణం

కాబూల్: ఆఫ్ఘనిస్థాన్ లోని కాబూల్ లో ఓ కళాశాల క్లాస్ రూమ్ లో శుక్రవారం జరిగిన ఆత్మాహుతి బాంబుపేలుడు ఘటనలో అధికారికంగా 35మంది విద్యార్థులు దుర్మరణం చెందారు. అయితే అనధికారికంగా ఈ సంఖ్య వందకుపైగా ఉందని పలు వార్తాసంస్థలు చెబుతున్నాయి. శుక్రవారం నాటి దాడికి ఇంకా ఏ గ్రూపు బాధ్యత వహించలేదు. తాలిబాన్ నేతృత్వంలోని విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటన ద్వారా ఈ విషయాన్ని తెలిపింది. కాబూల్‌లోని కాజ్ విద్యా కేంద్రంపై జరిగిన ఆత్మాహుతి దాడిలో డజన్ల కొద్దీ ఆఫ్ఘన్‌లు మరణించిన తరువాత తాలిబాన్ ప్రభుత్వం ప్రకటన చేస్తూ ఇది తమ శత్రువుల కుట్రగా అభివర్ణించారు. దీనిపై ఆఫ్ఘనిస్తాన్‌లోని ఐక్యరాజ్యసమితి సహాయ మిషన్ (%ఖచీూహీూ%) 35 మంది ప్రాణాలు కోల్పోయిందని, 80కంటే ఎక్కువమంది గాయపడ్డారని తెలిపింది. అయితే ఈ దాడిలో ఇన్‌స్టిట్యూట్‌లోని సుమారు 100 మంది విద్యార్థులు చనిపోయారని పలు మీడియా నివేదికలు చెబుతున్నాయి. కాబూల్‌లోని మానవ హక్కుల బృందాలు హజారా పరిసరాల్లోని కళాశాలపై దాడి గురించి ఖచ్చితమైన రికార్డును ఎస్టాబ్లిష్ చేయడానికి సహాయం చేస్తున్నాయని %ఖచీూహీూ% తెలిపింది. మృతులలో ఎక్కువ మంది బాలికలు, యువతులు ఉన్నారు. అందరి పేర్లను డాక్యుమెంట్ చేసి వారికి న్యాయం చేయాలని %ఖచీూహీూ% ట్వీట్ చేసింది.

కాబూల్ నివాసి ఒకరు మాట్లాడుతూ ఘటన తర్వాత ప్రజలు చాలా భయంతో ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. వారిలో కొందరు ఏడుస్తున్నారు, మరికొందరు గాయాలతో ఆసుపత్రికి వెళ్తున్నారని తెలిపారు. కాజ్ ఎడ్యుకేషనల్ సెంటర్‌లో జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా ఆఫ్ఘనిస్తాన్‌లోని మైనారిటీ హజారా కమ్యూనిటీకి చెందిన పలువురు మహిళలు శనివారం కాబూల్‌లో నిరసన తెలిపారు. నల్ల దుస్తులు ధరించిన మహిళా నిరసనకారులు మైనారిటీల మారణహోమానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఇది హేయమైన చర్య, డజన్ల కొద్దీ యుక్తవయస్సులో ఉన్న బాలికలు, అబ్బాయిల ప్రాణాలను బలిగొంది. చాలా మందిని తీవ్రంగా గాయపరిచిందని %ఖచీ×జజుఖీ% తెలిపింది. శనివారం జరిగిన ఉగ్రదాడిని భారత్ ఖండించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ "కాబూల్‌లోని దష్ట్-ఎ-బర్చిలోని కాజ్ ఎడ్యుకేషనల్ సెంటర్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడి పట్ల మేము చింతిస్తున్నాము, బాధిత కుటుంబాలకు మా సానుభూతిని తెలియజేస్తున్నామని చెప్పారు. అమాయక విద్యార్థులను లక్ష్యంగా చేసుకోవడం భారత దేశం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. యునైటెడ్ నేషన్స్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ కాబూల్ విద్యా కేంద్రంపై జరిగిన దాడిని ఖండించారు. దాడి జరిగిన ప్రాంతం ప్రధానంగా హజారా షియా ప్రాంతం, అనేక మంది ప్రాణనష్టానికి కారణమైన దారుణమైన ఘటన ఇది అని అన్నారు.





## యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం వెనక్కు తీసుకోవాలి

● మూడవరోజు గోకవరం మండలంలో రిలే నిరాహార దీక్షలు



జగ్గంపేట: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చటాన్ని వ్యతిరేకిస్తూ వెల్లువెత్తుతున్న నిరసన నేపథ్యంలో యూనివర్సిటీ పేరు మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుకు నిరసనగా గోకవరం రోడ్డులోని ట్రావెల్స్ బంగ్లాలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడవరోజు గోకవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దీక్ష చేపట్టగా వారికి జ్యోతుల నెహ్రూ నల్ల కండవాలు వేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... రాష్ట్రానికి పరిశ్రమలు, కంపెనీలు తీసుకురాలేక ఉన్న వాటికి పేర్లు మార్చుతూ తాము ఏదో గొప్పగా అభివృద్ధి చేశామని చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల టిడిపి అధ్యక్షులు మంగరాతు రామకృష్ణ, రాష్ట్ర నాయకులు అడప భరత్, గునిపే భరత్, బత్తుల సత్తిబాబు, పిల్లా చంటిబాబు, అడబాల సింగరయ్య, ఈదుదుల అర్జున రావు, బి ఎస్ బాబు, మరిసే అప్పారావు, బాదంపూడి ప్రకాష్ రావు, సేనాబత్తుల త్రిమూర్తులు, నారా ప్రసాద్, నాగం వెంకటపతి, మండిగ గంగాధర్, గళ్ళ రాము, పల్లెల సురేష్, కోన శివ నాయుడు, హలో నిన్ కిషోర్, చీకట్ల రాజు, రామిశెట్టి సత్యనారాయణ, బోలగుంట రాజారెడ్డి, దిండిరాజు, మెర్ల చిట్టిబాబు, అడప కిషోర్, సత్యం వెంకటేశ్వరరావు, కొంగరపు రాజు, బలిజి నరసింహారావు, దిబ్బ శ్రీను, వరసాల హరి, లంక శ్రీను, గొర్రపల్లి శ్రీను, మరిసే గోవింద్, వెంకటేశులు, పప్పు రాఘవులు, గుడిసె శేషయ్య, ఉంగరాల శ్రీను, పప్పు రాంబాబు, కోరుకొండ సత్తిబాబు, నవనాని వెంకన్న ఎర్ర రాంబాబు, సున్నం రాంబాబు, ఇంజరపు జగదీష్, నూకరాజు, విరోతి వెంకటేశ్వరరావు, చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా, దాకారపు లోవ, మరిసే పాండవ, విరోధి శ్రీను, కొల్లి వీరబాబు, పల్లెల రమణ, గుందు చిట్టిబాబు, మరిసే భాస్కరరావు, లంక కాసులు, మామిడి ముసలయ్య, పూసల నాగేశ్వరరావు, వరసాల యేసు పాల్గొన్నారు.

## జగన్ పాలనకు చరమగీతం పాడాలి : ముద్దరబోయిన



నూజివీడు: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా శనివారం నూజివీడు పట్టణం 24వ వార్డులో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ మేరకు ఇంటింటికి కరపత్రాలు పంచి జగన్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మండ శ్రీనివాసరావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిసెట్టి కుమార్, గోళ్ళ చింతాలు, పసుపులేటి వెంకటేశ్వరరావు, రామారావు, కోలుసు గణేష్, 23వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ మునాఫ్, టౌన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, షేక్ వజీర్, షేక్ కరీముల్లా, అహ్మద్ హుస్సేన్, గద్దం యేసు బాబు, భాస్కర్ శర్మ, రమేష్,షేక్ బికారి, షేక్ షమీహుల్లా, షేక్ లాల్ సాహెబ్, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, కందుపల్లి చెన్నారావు, రాష్ట్ర బిసి సెల్ నాయకులు తలపంటి రాజశేకర్, కౌన్సిలర్లు యార్లగడ్డ ప్రసాద్, దాసరి స్వామి, వాకా రాజ్‌కుమార్, అన్నే నాని, టౌన్ పార్టీ కార్యదర్శులు చీపు రాంప్రసాద్, రాయి రంగారావు, దారుగ జగదీష్, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహణ కార్యదర్శి సాదం ఏడుకొండలు, సిరెడ్డి వెంకట సత్యనారాయణ, ముళ్ళపూడి రామారావు, చలమాల కిరణ్, కాటూరి దుర్గ ప్రసాద్, పంది రాంపండు, నల్లిబోయిన కోటేశ్వరరావు, టి.కృష్ణ తేనేటి కిరణ్, తల్లిబోయిన వెంకటేష్, జ్యోతుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

● పిఠాపురంలో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష



పిఠాపురం: ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ గొల్లప్రోలు నగర పంచాయతీ రామాలయం నందు టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో తెలుగువారి ఆత్మగౌరవము నిలబెట్టిన ఎన్టీఆర్‌ను అవమానించేలా వర్సిటీకి ఆయన పేరు తొలగించడం దుర్మార్గమన్నారు. ఎన్టీఆర్ మరణానంతరం ఆయన చేసిన ప్రజా సేవకి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు పెట్టి ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయముగా మార్చడమైందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దుర్బుద్ధితో విశ్వవిద్యాలయం పేరు మార్చేందుకు పూనుకొందని, ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని వర్మ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండ్ర సుబ్బారావు, ఉలవకాయల దేవేంద్రుడు, రెడ్డంభాస్కరరావు, మాజీ ప్రసాద్, మాజీ గొల్లప్రోలు, మున్సిపాల్ చైర్మన్, శీరం మాణిక్యం, మల్లిపూడి వీరబాబు, బస్సా సత్యనారాయణ, గుళ్ళ సుబ్బారావు, ఓరుగంటి వీరబాబు, గుర్రం సుబ్బారావు, దొమ్మేటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే మన లక్ష్యం

● శ్రేణులకు ఎమ్మెల్యే చినరాజప్ప దిశానిర్దేశం



పెద్దాపురం: వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే చినరాజప్ప శ్రేణులకు సూచించారు. శనివారం నియోజకవర్గ క్లస్టర్‌స్థాయి సమావేశం స్థానిక పూర్ణ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రంలో పాల్గొన్న ఆయన... బూత్ స్థాయి దగ్గర నుంచి పార్టీని పటిష్టపరచాలని, ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతి నిత్యం ప్రజల్లో చర్చ జరిగేలా నేతలు చొరవ తీసుకోవాలని, బాదుడే బాదుడు కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలన్నారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ పరిశీలకులు బండారు సత్యనారాయణమూర్తి, నియోజక వర్గ పరిశీలకులు వెలుగుబంటి ప్రసాద్, ఆర్.టి.ఎస్. ట్రైనర్ ప్రభాత్, ఎలక్షన్ పరిశీలకులు రాజాసూరిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో రిలే నిరాహార దీక్షలు



అవనిగడ్డ: ఎన్టీఆర్ విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు మార్చడాన్ని నిరసిస్తూ అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ... ఉదయం నుండి ఎడతెరిపి లేని వర్షం కురిసినప్పటికి, దీక్షా స్థలం విడిచి వెళ్లకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కడే కూర్చోవడం అభినందించదగ్గ విషయమన్నారు. సాయంత్రం 5 గంటల సమయంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండలం టీడీపీ శ్రేణులు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, కర్ర సుధాకర్, బండే రాఘవ, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ ప్రసాద్, షేక్ బాబావాలి, లుక్కా శ్రీనివాసరావు, పుల్లగోరు రాజేందర్‌రావు, మెగావత్ గోపి, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, దాసినేని శ్రీనివాసరావు, లింగం బాబురావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని గంజాయి ప్రదేశ్‌గా మార్చేసిన జగన్‌రెడ్డి

● గంజాయి సరఫరాలో ఏపీ నెంబర్‌వన్ స్థానంలో ఉండటం బాధాకరం : వక్కంటి అజయ్




సత్తెనపల్లి: నాడు అన్నపూర్ణగా వెలసిల్లిన ఆంధ్రప్రదేశ్ నేడు వైసీపీ ప్రభుత్వం గంజాయి ప్రదేశ్‌గా మార్చేసిందని, దేశంలోనే ఎక్కడ లేని విధంగా గంజాయి సరఫరాకు ఏపీని నిలిపిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందని రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు. మొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్ వరి, మొక్కజొన్న, వాణిజ్య పంటలతో కళకళలాడేదని, కానీ నేడు జగన్‌రెడ్డి పరిపాలనలో గంజాయి పంటకు కేంద్రంగా మారిందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి... రాష్ట్రంలో రౌడీయిజం, గూండాయిజం, భూకబ్జాలు, దందాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అన్నారు. ఈ రోజు దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఏపీలో ఉండటం బాధాకరమని, వైసీపీ నాయకులు అక్రమ సంపాదన కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కి అలవాటు పడి ఎంతో మంది యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఒక్క ఏపీలోనే 2021వ సంవత్సరంలో 571 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడినట్లు నివేదికలు చెబుతున్నారంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఉత్తరాంధ్ర కేంద్రంగా సాగువుతున్న గంజాయి నేడు దేశంలోని ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, బెంగళూరు, కేరళతో సహా పలు రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారని దీనిపై ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ మత్తు పదార్థాలకు రవాణా కేంద్రంగా మరిస్తుంటే వైసీపీ ప్రభుత్వం గుడ్డిగా నిద్రపోతుందా? అని ప్రశ్నించారు. గంజాయి పంటలు పండించే వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేందటే రాబోయో రోజుల్లో తెలుగుయువత ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన చేపడతామని వంశీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ కార్యదర్శులు జోరిగే శ్రీనివాసరావు, మక్కపాటి రవిచంద్ర, పట్టణ మాజీ తెలుగుయువత అధ్యక్షుడు నూర్ బాషా, జాన్ బాబు, పట్టణ తెలుగుయువత నాయకుడు నాగం కార్తీక్, బందారు నాగరాజు, గద్దం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణం

● నరసన్నపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన



నరసన్నపేట: ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ నరసన్నపేటలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం నరసన్నపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న జట్టుకళాస్ యూనియన్ భవనం వద్ద ఏర్పాటు చేసిన శిబిరాన్ని నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సందర్శించి రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఎన్టీఆర్, ఎర్రంనాయుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్య యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గమని, వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోండ్రు మురళి ఆధ్వర్యంలో 4వ రోజు నిరాహార దీక్ష



రాజాం: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ శనివారం రాజాం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు 4వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన కోండ్రు మురళీ రాజకీయాలకు అతీతంగా అందరూ అభిమానించే వ్యక్తి ఎన్టీఆర్ అని అటువంటి మహనీయుడి పేరును వర్సిటీకి తొలగించడం దుర్మార్గమన్నారు. హెల్త్ యూనివర్సిటీకి వెంటనే ఎన్టీఆర్ పేరు కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి మండల నాయకులు,పెద్దలు, సర్పంచ్ లు, ఎంపీటీసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : సోమిరెడ్డి

● కడపలో పార్టీ సమన్వయకమిటీ సమావేశం... పాల్గొన్న నేతలు



కడప: పార్టీ బలోపేతం, ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని, ఎన్నికల వరకు పార్టీలో నేతలంతా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎవరికి మినహాయింపు లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శ్రేణులకు సూచించారు. శనివారం కడప జిల్లా పార్టీ ఆఫీస్ నందు నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సభ్యత్వ నమోదు, బాదుడే బాదుడు వంటి కార్యక్రమాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పుత్తానరసింహారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి మళ్లించేందుకే వర్సిటీ పేరు మార్పు

● ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు పోరాటం చేస్తాం : కొండపల్లి అప్పలనాయుడు



గజపతినగరం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గజపతినగరంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరసన దీక్షకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కొండపల్లి అప్పలనాయుడు సంఘీభావం తెలిపారు. వర్సిటీ పేరు మార్పు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను ఆయన దగ్ధం చేశారు. యూనివర్సిటీ పేరు మార్చడాన్ని ఆయన తీవ్రంగా ఖండించిన ఆయన... అభివృద్ధి చేయడం చేతగాక, ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 16 మెడికల్ కళాశాలలు నిర్మిస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్కటి కూడా ఎందుకు పూర్తి చేయలేదని కొండపల్లి ప్రశ్నించారు. ప్రాంతాలు, వ్యక్తుల మధ్య చిచ్చుపెట్టడమే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోందని, హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలయోగి సేవలు చిరస్మరణీయం

● విజయవాడలో టీడీపీ నేతల నివాళులు



విజయవాడ: లోక్‌సభ మాజీ స్పీకర్, దళిత నేత జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా విజయవాడలో టీడీపీ నేతలు నివాళులర్పించారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఒక దళిత నేతను లోక్‌సభ స్పీకర్‌ను చేసిన ఘనత టీడీపీకి దక్కుతుందని, అప్పట్లో కేంద్రంలోని మంత్రివర్గంలో చేరాలని, 8 మంత్రి పదవులు ఇస్తామని అప్పటి ప్రధాని వాజపేయి సిద్ధమయ్యారని గుర్తుచేశారు. మంత్రి పదవులు తమకు ముఖ్యం కాదంటూ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని ఎంచుకున్నారని, లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని గుర్తు చేశారు. బాలయోగి లాంటి వ్యక్తులను కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిసిపోగు రాజేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శిరంసెట్టి నాగేంద్ర, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యదర్శి నీలం వెంకట నారాయణ, యర్రా రామారావు, కత్తి దేవిడ్, కోటి రామ్మూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకురాలు కొట్టేటి సరిత, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కొడవటిగంటి విక్టోరియా రాణి, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి అందే మేరి, ఇట్టా భవాని, ముత్యాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# చింతకాయల విజయ్ ఇంటిపై సీఐడీ అధికారుల దాడి హేయం

● దాడిని ఖండించిన పుచ్చా విజయ్‌కుమార్

అమరావతి: గర్జించే గళాలను చూసి జగన్‌రెడ్డి చలిజ్వరంతో వణికిపోతున్నాడుని, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే గళాలను అరెస్టులు, దాడులతో అడ్డుకోవడం కష్టమనే విషయాన్ని జగన్ రెడ్డి తెలుసుకుంటే మంచిదని తెలుగుదేశం పార్ట రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ హెచ్చరించారు. ప్రభుత్వ అరాచకత్వాన్ని అడుగడుగునా ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతో చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబంపై జగన్‌రెడ్డి సర్కార్ కక్ష పూరితంగా వ్యవమరిస్తోంది. హైదరాబాద్‌లోని చింతకాయల విజయ్ ఇంటిపై సీఐడీ అధికారుల దాడి అత్యంత హేయమైన చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే నెపంతో ఇంటిపై దాడి చేసి, పనిమనుషుల్ని, డ్రైవర్‌ను చితక్కొట్టడం పోలీసు వ్యవస్థకే మాయని మచ్చ అని పేర్కొన్నారు. పసి పిల్లలని కూడా చూడకుండా విజయ్ పిల్లలను కొట్టి వారిని బెదిరించడం పోలీసు వ్యవస్థ ఎంతగా దిగజారిపోయిందో చెప్పడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. అసలు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇంట్లోకి వెళ్లే హక్కు ఎవరిచ్చారు? అని విజయ్‌కుమార్ ప్రశ్నించారు.

# తిరువూరులో జీఎంసీ బాలయోగి 71వ జయంతి వేడుకలు



తిరువూరు: టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి 71వ జయంతి వేడుకలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బాలయోగి చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళు లర్పించారు. బాలయోగి జిల్లా పరిషత్ చైర్మన్‌గా, పార్లమెంట్ సభ్యునిగా, మంత్రిగాను, లోక్ సభాపతి గాను విశేష సేవలందించారన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్పుపై భీమిలిలో పోస్టుకార్డుల ఉద్యమం

● నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



భీమిలి: ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పును నిరసిస్తూ నియోజకవర్గంలోని మధురవాడ ఇంటర్‌నేషనల్ క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు సంఘీభావం తెలిపి శ్రేణులతో కలిసి దీక్షలో కూర్చున్నారు. హెల్త్ యనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గమని, ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని, ప్రభుత్వం వెంటనే తన తప్పును సరిదిద్దుకోవాలని రాజబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగింపు కుట్రపూరితం : కొనకళ్ల నారాయణరావు



మచిలీపట్నం: నందమూరి తారకరామారావు వైద్య విశ్వవిద్యాలయ పేరును కుట్రపూరితంగా తొలగించి ముఖ్యమంత్రి జగన్... తన తండ్రి పేరును చేర్చడంపై మచిలీపట్నంలో టీడీపీ శ్రేణులు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ తుగ్లక్ ముఖ్యమంత్రి అర్ధరాత్రి క్యాబినెట్ మీటింగ్ ద్వారా అసెంబ్లీలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును అక్రమంగా మారుస్తూ తన తండ్రి పేరు పెట్టు కోవడం దుర్మార్గమన్నారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని, ఎన్టీఆర్ పేరు తిరిగి నియమించకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రస్థాయిలో ఆందళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగించడం నీచమైన చర్య : జీవీ ఆంజనేయులు

● రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న జగన్‌రెడ్డి



వినుకొండ: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం నీచమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలోని శావాల్యపురం మండల టీడీపీ నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్‌రెడ్డి హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చి, తన తండ్రి పేరు పెట్టడం కక్ష సాధింపు చర్య కాదా అని మండిపడ్డారు. ఆయన దుర్మార్గ పాలనకు ప్రజలే చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. తెలుగు ప్రజలు గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్ అని, వైద్యపరంగా ఎంతోమంది నాయకులకు ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్రంలో వైసీపీ జగన్ అరాచక పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. టీడీపీపై ఎదురుదాడిగా వర్సిటీ పేరు మార్చారని, రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు ఇలాంటి చర్యలు చేపడుతున్నారని జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోవూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



కోవూరు: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ కోవూరులో టీడీపీ నేతలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ పేరు యూనివర్సిటీకి తొలగించడం అన్యాయమని, అభివృద్ధి చేయడం చేతకాక గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి కి రంగులువేయడం, పేర్లు మార్చడం మాత్రమే ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలిసిన విద్య అని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్రంలో నూతనంగా వర్సిటీలు స్థాపించి వాటిని ఆయన తండ్రి పేరు పెట్టుకుంటే మంచిదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తామ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సాల్ట్ పరిశ్రమ జోలికొస్తే ఉపేక్షించేది లేదు

● ప్రభుత్వాన్ని హెచ్చరించిన కొల్లు రవీంద్ర



మచిలీపట్నం: భారత్ సాల్ట్ పరిశ్రమ జోలికి వస్తే ప్రభుత్వానికి అదే చివరి రోజు అవుతుందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. లీజు గడువు పూర్తి అయిందంటూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం, పరిశ్రమను కొనసాగించేందుకు అనేక మంది ముందుకు వచ్చినా... నిబంధనలు భేఖతారు చేస్తూ మాజీ మంత్రి పేర్నినానికి సాల్ట్ పరిశ్రమను కారుచౌకగా కట్టబెట్టేందుకు చేపడుతున్న చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. భారత్ సాల్ట్ ఫ్యాక్టరీని అడ్డదారిలో కట్టబెట్టే ప్రయత్నం ప్రభుత్వంలోని పెద్దలు చేయబోతున్నారని, ఇదే నిజమైతే సాల్ట్ ఫ్యాక్టరీ కార్మికులతో కలసి మరో స్వాతంత్ర పోరాటానికి తెరతీస్తామని  కొల్లు రవీంద్ర హెచ్చరించారు. పల్లె తుమ్మలపాలెంలో భారత్ సాల్ట్ ఫ్యాకరీ కార్మికులతో కలిసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత 20 సంవత్సారాలుగా ఎంతో మందికి ఉపాధి కల్పించిన భారత్ సాల్ట్ ఫ్యాక్టరీ లీజ్ సమయం గడువు తీరిందని, ఇకపై పరిశ్రమను మూసివేయాలంటూ అధికారులు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. పరిశ్రమకు చెందిన ఆస్తులపై వైసీపీ నేతల కన్ను పడిందని, సంస్థకు చెందిన స్థలాలను దోచుకునేందుకే ప్రభుత్వం ఈ చర్యలకు పాల్పడుతుందన్నారు. ఇటీవల మాజీ మంత్రి పేర్ని నాని తన మనుషుల్ని పంపించి భూ సంబంధిత పరీక్షలు చేయించారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత్ సాల్ట్ పరిశ్రమ ద్వారా పరిసర ప్రాంత గ్రామ ప్రజలు ఎంతో మంది ఉపాధి పొందుతున్నారని, అటువంటి పరిశ్రమను అకారణంగా ఇతరలకు కట్టబెట్టడం సరికాదన్నారు.

# వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



పామర్రు: హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడాన్ని నిరసిస్తూ పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో పమిడిముక్కల మండలం వీరంకిలాకు సెంటర్‌లో టీడీపీ శ్రేణులు ఒక రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నిరసన చేపట్టిన వారికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రైతుల్ని ఆదుకోవాలి

● పాలకుర్తి తిక్కారెడ్డి డిమాండ్



మంత్రాలయం: నియోజకవర్గంలో అధిక వర్షలతో దెబ్బతిన్న పంట పొలాలను, ఇళ్లను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి పరిశీలించారు. మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామాంలో పర్యటించిన బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లోని ఇళ్లు, పంట పెద్దఎత్తున దెబ్బతిన్నాయన్నారు. వరుసగా వర్షాలు రావడం దురదృష్టకరమని, పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర నైరాశ్యంలో ఉన్నారన్నారు. అధికారులు తక్షణమే పంట పొలాలు పరిశీలించి నష్ట నివారణ అంచన వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన వారికి వెంటనే ప్రభుత్వం సాయం అందించాలన్నారు. నష్టపోయిన రైతుల్ని, బాధితుల్ని ప్రభుత్వాధికారులు ఇంత వరకు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అందుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బూదురు మల్లికార్జునరెడ్డి, మాధవరం క్రిష్ణ మోహన్‌రెడ్డి, అమర్నత్‌రెడ్డి, లక్ష్మన్న, ఉమాకాంత్‌రెడ్డి, ఐ టిడిపి బృందం లక్ష్మారి చిదానంద్, బసలదొడ్డి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాలయోగి ఆదర్శనీయుడు: మోకా ఆనంద్‌సాగర్



పి.గన్నవరం: దివంగత నేత మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాలయోగి ఆదర్శనీయుడని కోనసీమ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు, కృషి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిపిందన్నారు. "కోనసీమలోని ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి, అంచెలంచెలుగా ఎదిగి లోక్ సభ స్పీకర్‌గా ఆ పదవికే వన్నెతెచ్చిన నాయకుడని కొనియాడారు. శనివారం పుట్టిన రోజు జరుపుకుంటున్న పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పకు ఆనంద్‌సాగర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

**రహదారి నిర్మాణం చేపట్టాలి:**

పి.గన్నవరం నియోజకవర్గం మామిడికుదురు మండలంలోని పాశర్లపూడి హైవేపై టిడిపి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. మండల పరిధిలోని అప్పనపల్లి, దొడ్డవరం, పేద పట్నం గ్రామాల్లో సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఈ మేరకు సుమారు 500 మంది గ్రామస్తులతో కలిసి ఆనంద్‌సాగర్ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.

# షాదీ కానుక పేరుతో అడ్డగోలు నిబంధనలా?



కడప: షాదీ తోఫా పేరుతో అడ్డగోలు నిబంధనలు పెట్టి జగన్‌రెడ్డి మైనార్టీలకు తీరని అన్నాయం చేశారని టీడీపీ నగర మైనార్టీ అధ్యక్షుడు సాబీర్‌ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బార షహీద్ దర్గా ఈద్గా ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ సర్కార్ షాదీ తోఫాపై తీసుకున్న నిర్ణయం మైనార్టీ మహిళల్ని మోసం చేయడమేనని అన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉండగా షాదీతోఫా లక్ష రూపాయాలు ఇస్తామని హామీ ఇచ్చిన జగన్... మూడున్నరేళ్లలో ఎందుకు పథకాన్ని అమలు చేయలేదని ప్రశ్నించారు. నిజంగా ముస్లిం మైనారిటీలకు పథకం ఇవ్వాలనుకుంటే షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

● కాకినాడలో పోస్టు కార్డుల ఉద్యమం



కాకినాడ: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కిర్లంపూడి, జగపతినగరం, చిల్లంగి గ్రామాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాష్ట్రపతి, ప్రధానమంత్రికి హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరుని కొనసాగించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, తూము కుమార్ కుర్ల చినబాబు, కాళ్ల దొంగ బాబు, గుడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో దామచర్ల జనార్ధన్ పర్యటన



ఒంగోలు: గత శనివారం ఒంగోలులో భారీ వర్షం కురిసింది దీంతో పట్టణంలోని పలు ప్రాంతాలు ముంపుకు గురైయ్యాయి. పలు కాలనీల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. ప్రధాన రహదారులన్ని చెరువుల్ని తలపించాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. వరద బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## తిరువూరులో శావల దేవదత్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



తిరువూరు: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తిరువూరులో టీడీపీ శ్రేణులు 6వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ సంఘీభావం తెలిపారు. అనంతరం శ్రేణులతో కలిసి నిరసనలో కూర్చున్నారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో కాపీలను దగ్గం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెళ్ళికానుకలో ఇన్ని తిరకాసులా: టీడీపీ నాయకుడి సూటి ప్రశ్న




చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా వైయస్సార్ పెళ్లి కానుక, షాది తోఫా పేరుతో విడుదల చేసిన ప్రకటన అనేక తిరకాసులతో ఉందని, ముఖ్యంగా లబ్దిదారుల సంఖ్యను తగ్గించే కుట్రలో భాగంగానే ఈ పథకానికి అనేక నిబంధనలు పెట్టారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం హయాంలో పెళ్లి జరుగుతున్న రోజే చంద్రన్న పెళ్లి కానుక చెక్కులు అందించడం జరిగిందని, కానీ ఇప్పుడు పెళ్లి చేసుకున్న తర్వాత దరఖాస్తు చేసుకుంటే ఆ దరఖాస్తులు సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో, డిఆర్డిఏ పిడి, జిల్లా కలెక్టర్లు, ఇంతమంది పరిశీలించిన తర్వాత మళ్లీ మంజూరు చేయడం సరైంది కాదన్నారు. ఈ యొక్క పథకంలో లబ్ది పొందాలంటే పదోతరగతి కచ్చితంగా పాస్ అవ్వాలని, అదేవిధంగా 300 యూనిట్లు కన్నా తక్కువ కరెంటు వినియోగించాలని అంటూ నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. టీడీపీ హయాంలో చంద్రన్న పెళ్లి కానుక కార్యక్రమాన్ని 2018లో ప్రారంభించి.. 2014 నుండి ఎవరైతే పెళ్లి చేసుకున్నారో వాళ్ళందరికీ కూడా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు మూడున్నర సంవత్సరాల అనంతరం 2022 నుండి ఈ యొక్క పథకాన్ని అమలు చేయడం చాలా దారుణమన్నారు. 2019 నుండి ఇప్పటి వరకు పెళ్లి చేసుకున్న 1.88 లక్షల నిరుపేద కుటుంబాల చెందిన పెళ్లి జంటలు ఈ పథకాలలో ద్వారా లబ్ది పొందలేకపోతున్నారు. ఇది పూర్తిగా పేద ప్రజలని, సామాన్యులని మోసం చేసే పథకం తప్ప మరొకటి కాదన్నారు.

## వర్సిటీ పేరు మార్పు కుట్రపూరితం : కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్ తన తండ్రి పేరు పెట్టడాన్ని నిరసిస్తూ శనివారం విజయనగరం జిల్లా, లక్కవరపుకోట మండలం, లక్కవరపుకోట గ్రామంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్‌ల ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకలి విలువ తెలియదు కాబట్టే అన్నా క్యాంటీన్లను కూలదోస్తున్నారు

● నెల్లూరులో టీడీపీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్



నెల్లూరు: ఆకలి విలువ తెలియని సీఎం జగన్.. అభాగ్యుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కక్షతో కూల్చేస్తున్నారని టీడీపీ మాజీ కార్పొరేటర్ పిట్టి సత్యనాగేశ్వర్‌రావు ఆరోపించారు. అన్నా క్యాంటీన్ల కూల్చివేతకు నిరసనగా టీడీపీ సిటీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి ఆదేశాల మేరకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. 46వ డివిజన్‌కు చెందిన నాయకులు శివా, మరియు డివిజన్ నేతలు కలిసి బృందావనంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లో నేతలు భోజనాలు అందజేశారు. హాస్పటల్‌కు వచ్చిన వందల మంది రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా భోజనం అందజేశారు. అనంతరం పిట్టి సత్యనాగేశ్వర్‌రావు, కప్పిర శ్రీనివాసులు, రేవతి మీడియాతో మాట్లాడారు.. కుప్పంలో చంద్రబాబు నాయుడు ప్రారంభించిన క్యాంటీన్‌ను వైసీపీ నేతలు కూల్చేసి.. రాక్షసానందం పొందారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో అభాగ్యుల ఆకలిని తీర్చేందుకు అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే.. జగన్ అధికారంలోకి రాగానే వాటిని మూసేశారని విమర్శించారు. సొంత డబ్బులతో టీడీపీ నేతలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్లను సైతం కూల్చేస్తున్నారని, ఇది దుర్మార్గానికి పరాకాష్ట అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కమీర్ శ్రీనివాసులు, రేవతి, ఏడుకొండలు, పెంచిల్ బాబు, రమణయ్య, నాగరాజు, దశసాదరామరెడ్డి, ఉపేంద్ర, విజయ్ కృష్ణ, కిరణ్, గోపీ, నూరఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో 100 రోజులు పూర్తి చేసుకున్న అన్నా క్యాంటీన్



బొబ్బిలి: బొబ్బిలిలో పేదప్రజల కోసం నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ శనివారం 100 రోజులకు చేరుకోవడం సంతోషంగా ఉందని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కే.కే రంగారావు (బేబి నాయన) వ్యాఖ్యానించారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టడమే తమ లక్ష్యమని, కాబట్టే నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మున్నాయుడు, బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వజ్జ బాబురావు, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ పీరీకట్ల విఠల్, బాడంగి మండల ప్రధాన కార్యదర్శి లచ్చుపతుల సత్యం, బొమ్మినాయుని జగన్నాధం నాయుడు, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూ బకాసురుల్లా తయారైన వైసీపీ నాయకులు



రాయచోటి: వైసీపీ నాయకులు భూ బకాసురుల్లా తయారైయ్యారని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం రాయచోటి సుండుపల్లి రోడ్‌లోని, నారాయణ పంక్షన్ హాల్‌లో ఆర్‌టీఎస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నమావేశానికి అధ్యక్షత వహించిన రెడ్డెప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాయచోటి నియోజవర్గంలోని టౌన్, గ్రామాల్లో రెవిన్యూ సిబ్బందితో కలసి భూదోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లిన వైసీపీ బ్రోకర్లుతోనే పని జరుగుతుందని ప్రజాస్వామ్యం మంటకలిసి పోయిందన్నారు. గాడి తప్పిన ప్రజాస్వామ్యం తిరిగి గాడిన పడాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల అభ్యర్థిగా అధిష్టానం రాంభూపాల్‌రెడ్డిని నియమించిందని, ఆయనను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

● రాయచోటిలో ఆర్‌టీఎస్ అవగాహన సదస్సు

మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ... రైతులకు మోటార్‌కు మీటర్ పథకంలో భాగంగా మరో అవినీతికి కార్యక్రమానికి జగన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, పక్క రాష్ట్రాలతో పోల్చితే ఏపీలోనే యూనిట్‌కు రూ.12 అధనంగా విద్యుత్ భారం ఉందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో రైతన్నలు నష్టాల్లో కూరుకుపోయారని అన్నారు.

మాజీ మంత్రి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ రాయచోటి టీడీపీ కార్యకర్తలో ఈ నూతన ఉత్సహాన్ని చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయంగా కన్పిస్తోందన్నారు.

పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివానులురెడ్డి మాట్లాడుతూ... గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో వైసీపీ నేతలు ప్రజల దగ్గరకు పోతుంటే ప్రజలే చీకొడుతున్నారని అయినా సిగ్గులేకుండా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో ఎక్కడ చూసినా ఇసుక, మద్యం, గంజాయి, క్రికెట్ బెట్టింగ్, భూ మాఫియా వంటికి పాల్పడుతూ వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాయచోటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష, మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, సత్యరెడ్డి, మల్లు విష్ణు, కలాడి ప్రభాకర్ రెడ్డి, ఖాదర్ వలి, నరసింహారెడ్డి, జయరాం, రెడ్డెయ్య యాదవ్, నరసరెడ్డి, ఉమాపతిరెడ్డి, మందపాటి రవీంద్ర బూతు ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఏ వర్గం సంతోషంగా లేరు

● పెనుకొండలో బీకె పార్థసారథి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పెనుకొండ: జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా సర్వనాశమైందని, ఏ వర్గం సంతోషంగా లేరని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బికె పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం నర్సింపల్లి పంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, బస్‌ఛార్జీలు, నిత్యావసరాల ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి అరాచక పాలన పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఇంటింటికి కొవ్వొత్తులు, అగ్గిపెట్టేలు పంపిణీ చేశారు. టీడీపీ - వైసీపీ పాలనకు మధ్య ఉన్న వ్యాత్యాసాన్ని వివరిస్తూ తెలిపే కరపత్రాల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ అంటూ జనాన్ని నిండా ముంచాడు

● మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు




మార్కాపురం: గత ఎన్నికల ముందు ఒక అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలను ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక.. ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను, విద్యార్థులను రైతులను అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నియోజకవర్గంలోని గోగులదిన్నె గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైనార్టీలను నిండా మోసం చేసిన జగన్, దుల్హన్ పథకానికి అనేక అంక్షలు పెట్టారని మండిపడ్డారు. వారంలో సీపీఎస్ రద్దు, ప్రత్యేక హెూదా సాధిస్తా, అమరావతి నిర్మిస్తా, పోలవరం పూర్తి చేస్తానంటూ అనేక హామీలు ఇచ్చిన జగన్‌రెడ్డి అవీఏవీ అమలు చేయకపోగా రాష్ట్ర ప్రజలపై తిరిగి భారాలు మోపుతున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకులు భూ కబ్జాలకు అంతే లేకుండా పోయిందని, కనిపించిన భూముల్ని దోచుకుంటున్నారని అన్నారు. వైసీపీ అరాచక పాలనకు ప్రతి ఒక్కరూ చరమగీతం పాడాలని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజలరెడ్డి, మార్కాపురం ఏఎమ్‌సీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పి గోపీనాథ్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు తాంద్ర వెంకటేశ్వర్లు, మండల తెలుగుదేశం నాయకులు దేవండ్ల వెంకటేశ్వర్లు, కంచర్ల రవి, మోర వేంకటరెడ్డి, కృష్ణా రెడ్డి, రఘు రెడ్డి, గోగులదిన్నె కాశిరెడ్డి గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిధులు మళ్లింపు దారుణం : దేవినేని ఉమా

● అక్టోబర్ 2న 11 డిమాండ్లతో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తాం



మైలవరం: జగన్ సర్కార్ అనుసరిస్తున్న ప్రజాస్వామిక విధానాలను, గ్రామపంచాయతీ నిధుల మళ్లింపును ఖండిస్తూ అక్టోబర్ 2న 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రం గాంధీ విగ్రహానికి అందజేస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని పాలన సాగించడం సిగ్గుచేటు అని, పసిపిల్లలను పోలీసులతో భయపెట్టే నీచమైన స్థితికి సీఎం జగన్ దిగజారారని మండిపడ్డారు. ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జగన్ రాక్షసానందం పొందుతున్నాడు. ప్రభుత్వానికి దమ్ముంటే ప్రజాస్వామ్య పద్ధతిలో సమాధానం చెప్పాలి? ఎన్టీఆర్ తీసుకువచ్చిన పేదల సంక్షేమ పథకాలు మండల వ్యవస్థలు అన్ని పార్టీలకు నేడు ఎజెండాగా మారాయి. పేద బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం ఎన్టీఆర్ వల్లే సాధ్యమైందని, మహిళలకు ఆస్తి హక్కు సమాన వాటా తీసుకువచ్చి ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ జి. కొండూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద 4వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి

● యర్రగొండపాలెంలో గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

యర్రగొండపాలెం: జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పుల్లల చెరువు మండలం, సద్దకురవ తండాలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్‌రెడ్డి సాగిస్తున్న అరాచక పాలనను తెలిపేలా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. పెరిగిన ధరలు, పన్నుల భారాలతో ప్రజలు నగిలిపోతున్నారని, సామాన్యుడు బతికే పరిస్థితి లేదన్నారు. చెత్తపై పన్ను వేసిన చెత్త సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతడని అన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి

**● తాతిరెడ్డిపల్లె గ్రామంలో బాదుడే బాదుడు**



గిద్దలూరు: ప్రకాశం జిల్లా గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశానుసారం కొమరోలు పంచాయతీలోని తాతిరెడ్డిపల్లె గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఈ మూడేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో పెరిగిన నిత్యావసర ధరల వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కరెంట్ బిల్లులు, ఆర్టీసీ ఛార్జీలు, గ్యాస్ ధరల పెంపుతో ప్రజల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో నాటి శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి కృషితో ప్రతీ గ్రామంలో సిమెంట్ రోడ్లు, అర్హులకు సంక్షేమ పథకాలు అందించటం, దుల్హన్ పథకం, పెళ్లి కానుక, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి అనేక పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చటం జరిగిందని గుర్తు చేశారు. మళ్ళీ అలాంటి సంక్షేమం జరగాలంటే రాబోవు రోజుల్లో పేద, మధ్య తరగతి ప్రజలు మెచ్చే పరిపాలన తెలుగుదేశంతోనే సాధ్యమని రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని, నియోజకవర్గంలో అశోక్ రెడ్డిని మళ్ళీ గెలిపించుకుంటేనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పీటీసి వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి, కొమరోలు మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవరెడ్డి, పార్టీ మండల ప్రధానకార్యదర్శి బిజ్జాల తిరుమలరెడ్డి బిజ్జం వెంకట రామిరెడ్డి తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు బిజ్జం రవీంద్రనాథ్ రెడ్డి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, ఎంటీసీ స్టేట్ కమిటీ మెంబర్ అనప వీర శేఖర్ టిడిపి సీనియరు నాయకులు శ్రీరామ్ రెడ్డి, చిన్నావుల కొండారెడ్డి, పందరబోయిన గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్టులకే భయపడుతున్న జగన్‌రెడ్డి

**● రాష్ట్రంలో రోజుకో సిఐడి కేసు, వారానికో అరెస్టు**

**● విజయ్‌పై సీఐడీ అక్రమ కేసులు నమోదు దుర్మార్గం : మన్నవ మోహన్‌కృష్ణ**



గుంటూరు: చింతకాయల విజయ్‌పై అక్రమ కేసు నమోదు చేయడమే కాకుండా, పసిపిల్లలను బెదిరించడాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు మన్నవ మోహన కృష్ణ ఖండించారు. చింతకాయల విజయ్ ఇంటికి ఎటువంటి నోటీసులు లేకుండా వెళ్లి ఏపీ పోలీసులు అక్రమ అరెస్ట్‌కి ప్రయత్నించడం దారుణం, దుర్మార్గమన్నారు. ఐదు సంవత్సరాల పసిపిల్లను కొట్టి మీ నాన్న ఎక్కడున్నాడు చెప్పు అని బెదిరించడం, పని మనిషిని, డ్రైవర్‌ను కొట్టి చింతకాయల విజయ్ ఆచూకీ చెప్పాలని బెదిరించడం, నోటీసులు ఇవ్వకుండా ఇంటికి వచ్చి చిన్నపిల్లలను ఎలా విచారిస్తారు, వాళ్ళకి ఏం తెలుసు, వాళ్ళని ఎందుకు భయబ్రాంతులకు గురిచేస్తున్నారు? అని మోహన కృష్ణ ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న టిడిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి జగన్‌రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నారు. బీసీ నేత అయ్యన్న పాత్రుడు కుటుంబంపై మొదటి నుంచి జగన్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో నర్సీపట్నంలో అయ్యన్న ఇంటిపై ఇలాగే దాడి చేశారు. రాష్ట్రంలో రోజుకో సిఐడి కేసు, వారానికో అరెస్టు తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. ప్రజలు ఈ దొంగ ప్రభుత్వాన్ని చూస్తున్నారని వైసీపీ ప్రభుత్వానికి ఎన్నో రోజులు మిగిలిలేవని అన్నారు. జాతీయ పార్టీకే జగన్ భయపడలేదని డప్పు కొట్టుకునే వైసీపీ సోషల్ మీడియా పోస్టులకు ఎందుకు అంత భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. చింతకాయల విజయ్ ఏమి చేసారని ఈ ప్రభుత్వం ఇంత కక్షపూరితంగా వ్యవహరిస్తుంది. అక్రమ కేసులు, దౌర్జన్యాలకు, అక్రమ అరెస్టులు చేస్తున్న ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి భయపడేది లేదని మోహనకృష్ణ స్పష్టం చేశారు.

# వర్సిటీ పేరు మార్పుపై రిలే నిరాహారదీక్షలు



డోన్‌లో శ్రేణులు ఆధ్వర్యంలో



గుంతకల్లులో



నందిగామలో



నెల్లిమర్లలో



పాడేరులో



పలమనేరులో

# జగన్ రాజ్యంలో అరాచకం

